# తెలంగాణ లెజెండ్

THE VOICE OF THE TELANGANA

(ది వాయిస్ ఆఫ్ ది తెలంగాణ)....

తెలుగు దినపత్రిక

మహబూబ్ నగర్ | సంపుటి : 8 సంచిక : 115 | బుధవారం, ఏప్రిల్ 9, 2025 | పేజీలు : 8 వెల : 2/-


## భారతీయ విద్యార్థులపై మరో బాంబు

వాషింగ్టన్ : 'ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రెయినింగ్' (ఒపిటి) కార్యక్రమం రద్దు ఉద్దేశంతో అమెరికాలో ప్రతిపాదించిన కొత్త బిల్లు అక్కడ ఉన్న త విద్య అభ్యసిస్తున్న భారతీయ విద్యార్థుల్లో విస్తృత స్థాయిలో భయాందోళనలు కలిగిస్తోంది. వారిలో అనేక మంది తమ పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పిజి) అవకాశాల గురించి అనిశ్చితిని ఎదుర్కొంటున్నారు. అంతర్జాతీయ విద్యార్థులను, ముఖ్యంగా స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మాథమేటిక్స్) రంగాల్లో ఉన్నవారు పట్టభద్రులైన తరువాత మూడు సంవత్సరాల వరకు యుఎస్‌లో పని చేయడానికి ఒపిటి కార్యక్రమం అనుమతిస్తుంది. తాత్కాలికంగా పని చేసేందుకు అధికారం ఇవ్వడం వల్ల విద్యార్థులు పారిశ్రామిక అనుభవాన్ని గడించి, విద్యా రుణాలను తిరిగి తీర్చగలగడమే కాకుండా, హెచ్1బి వీసా మార్గం ద్వారా దీర్ఘకాలిక ఉద్యోగం సంపాదించే అవకాశాలు మెరుగు అవుతాయి. బిల్లుపై ఆందోళన ఎందుకు? వలసదారుల వ్యతిరేక సెంటిమెంట్లు పెరుగుతున్న నేపథ్యంలో ప్రవేశపెట్టిన ప్రతిపాదిత బిల్లు ఒపిటి రద్దును నిర్దేశిస్తోంది. హెచ్1బి వీసా పొందకపోతే తమ డిగ్రీలు పూర్తి చేసిన తరువాత అంతర్జాతీయ విద్యార్థులు యుఎస్ నుంచి నిష్క్రమించడాన్ని బిల్లు తప్పనిసరి చేస్తుంది.



## రెండోసారి అసెంబ్లీ ఆమోదిస్తే అదే ఫైనల్....



**న్యూఢిల్లీ :** తమిళనాడులో గవర్నర్ వద్ద బి ల్లుల పెండింగ్ అంశంలో డీఎంకే ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో ఊరట లభించిం ది. అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను గవర్నర్లు శాశ్వతంగా తమ వద్ద ఉంచుకోలేర ని అత్యున్నత న్యాయస్థానం వెల్లడించిం ది. కీలక బిల్లులకు సమ్మతి తెలపకుండా పెండింగ్‌లో ఉంచడం చట్ట విరుద్ధమం టూ తీర్పు ఇచ్చింది. అసెంబ్లీ తీర్మానించిన బిల్లులను ఆమోదించడంలో జాప్యం వల్ల గవర్నర్ ఆర్ఎన్ రవికి తమిళనాడు ప్రభుత్వానికి మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ పరిణామాల వేళ తాజా తీర్పు ప్రాధాన్యత సంతరించుకుంది. " 10 బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపాలన్న గవర్నర్ చర్య చట్టవిరుద్ధం, ఏకపక్షం, గవర్నర్ బిల్లును పునః పరిశీలనకు వెనక్కి పంపాక, అసెంబ్లీ తిరిగి ఆమోదించిన తర్వాత రెండోసారి ఆ బిల్లులను గవర్నర్ రాష్ట్రపతికి సిఫార్సు చేయకూడదు. అలా చేస్తే అది చట్టవిరుద్ధం అవుతుంది. అసెంబ్లీ రెండోసారి ఆమోదించిన బిల్లులు గవర్నర్ ఆమోదం పొందినట్టుగానే పరిగణించాలి. ఒకవేళ రాష్ట్రపతికి నివేదించదలిస్తే నెలరోజుల్లోపై గవర్నర్ దానిపై నిర్ణయం తీసుకోవాలి. రాష్ట్రపతికి సిఫార్సు అవసరం లేదనుకుంటే 3 నెలల్లోపు బిల్లులపై నిర్ణయం తీసుకోవాలి.

అంతేగానీ శాశ్వతంగా వాటిని తమ వద్ద ఉంచుకోలేరు " అని సుప్రీం ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది. రాజ్యాంగం లోని ఆర్టికల్ 200 ప్రకారం రాష్ట్ర శాసనసభ ఒక బిల్లును పాస్ చేసి ఆమోదం కోసం పంపినప్పుడు గవర్నర్ ఆ బిల్లుకు ఆమోద ముద్ర వేయడం, సమ్మతిని నిలుపుదల చేయడం, రాష్ట్రపతి పరిశీలనకు పంపడం, పునః పరిశీలనకు మళ్లీ శాసనసభకు పంపడం వంటివి చేస్తారు. తర్వాత మళ్లీ సభ దానిని ఆమోదిస్తే %ా% గవర్నర్ సమ్మతితో నిలిపివేయలేరు. కానీ దాన్ని రాష్ట్రపతి పరిశీలనకు రిజర్వు చేయవచ్చు. రాజ్యాంగానికి, ప్రభుత్వ విధానాలకు , జాతీయ ప్రాముఖ్యత కలిగిన అంశాలకు విరుద్ధంగా ఉందని భావిస్తే %ా% ఆ విధంగా రిజర్వ్ చేసే వీలు ఉంటుంది. శాసనసభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ ఆర్ఎన్ రవికి పంపగా, ఆయన ఎలాంటి సమాధానం ఇవ్వకుండా వాటిని తనవద్దే ఉంచేసుకుంటున్నారని తమిళనాడు ప్రభుత్వం ఆరోపిస్తోంది. దీనిపై 2023లో సుప్రీం కోర్టును ఆశ్రయించింది.

## కంచ భూముల్లో భారీ భూకుంభకోణ....



**హైదరాబాద్ :** కంచ గచ్చిబౌలి భూముల వెనుక రూ.వేల కోట్ల బాగోతం ఉందని త్వరలో భారీ భూ కుంభకోణాన్ని బయటపెడతానని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వెనుక వేల కోట్ల వ్యవహారం ఉందని పేర్కొన్నారు. ఈ కుంభకోణంలో బిజెపి ఎంపీ ఉన్నారని చెప్పారు. రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీ చేతిలో ఉందని, ఒకరు ఢిల్లీ నేతల చెప్పులు మో స్తే.. మరొకరు ఢిల్లీకి బ్యాగులు మోస్తున్నారని చు రకలు అంటించారు.

## తెలంగాణ అతిథ్యానికి వన్నె తెచ్చేలా మిస్? వరల్డ్ పోటీలు......



తెలంగాణ టూరిజం బ్రాండ్ పెరిగేలా, తెలంగాణ అతిథ్యానికి వన్నె తెచ్చేలా మిస్? వరల్డ్? పోటీలు ఉండాలని తెలంగాణ టూరిజం సెక్రటరీ స్మితా సభర్వాల్ అధికారులకు దిశానిర్దేశం. స్వాగత ఏర్పాట్లపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. వచ్చే నెల (మే) 7 నుంచి 31 వరకు 72వ మిస్ వరల్డ్ పోటీలు తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఈ పోటీల్లో 120 దేశాలకు చెందిన మోడల్స్? పాల్గొంటారు. వారు మే 6, 7న హైదరాబాద్ కు? చేరుకుంటారు. దీంతో వారి రాక సందర్భంగా చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్, చౌమొహల్లా ప్యాలెస్ లో వెల్కమ్ డిన్నర్ ఉంటుంది. జీహెచ్ఎంసీ, హెరిటేజ్, పోలీస్ ఆఫీసర్లతో ప్యాలెస్ లో క్షేత్రస్థాయిలో పర్యటించారు. వెల్కమ్ డిన్నర్ లో తెలంగాణ టూరిజం బ్రాండ్ ఇమేజ్ అనుగుణంగా ఏర్పాట్లను చేయాలని స్మితా సభర్వాల్ అధికారులకు సూచించారు. 120 మంది మోడల్స్? తో పాటు సుమారు 400 మంది ప్రతినిధులు, ఫోటోగ్రాఫర్లు, అంతర్జాతీయ మీడియా ప్రతినిధులు పాల్గొంటారు. ఈవెంట్? ప్రారంభం నుంచి చివరి వరకు పర్యాటక ప్రత్యేకతలు చాటేలా కార్యక్రమాలు రూపొందించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్యాలెస్ లో ఫోటోషూట్ కోసం సీటింగ్ ఏర్పాట్లు, లైవ్ మ్యూజిక్ కాంటెస్ట్, సూఫీ మ్యూజిక్, కవ్వాలీ సంగీత ప్రదర్శన, తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా 20 నిమిషాలు పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేలా కార్యక్రమాన్ని రూపొందించాలని చెప్పారు.

# దేశం... ద్వేషమయం



**- సిఎం రేవంత్ రెడ్డి అహ్మదాబాద్‌లోని సబర్మతీ ఆశ్రమాన్ని మంగళవారం సందర్శించారు**

**- ఈ సందర్భంగా జాతిపిత మహాత్మ గాంధీకి నివాళులర్పించారు**

**హైదరాబాద్ :** సబర్మతీ ఆశ్రమంలో సాగిన మహాత్మా గాంధీ జీవన విధా నం, ఆశ్రమ విశిష్టతలను సిఎం అక్కడి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలో గాం ధీ వాడిన చరఖాను తిప్పి దానిని పరిశీలించారు. అనంతరం ఆశ్రమంలో నిర్వహించిన ప్రత్యేక ప్రా ర్థనలో సిఎం పాల్గొన్నారు. కాగా, గుజరాత్ లోని అహ్మదాబాద్‌లో జరిగే రెండు రోజుల ఏఐసిసి ప్రత్యేక కార్యక్రమాలు, సీడబ్లూసీ సమావేశాల కోసం సిఎం రేవంత్ రెడ్డి గుజరాత్ వెళ్లారు. ఈ క్రమంలోనే మంగళవారం సాయంత్రం మహాత్మాగాంధీ స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా ఏర్పా టు చేసిన సబర్మతీ ఆశ్రమాన్ని సందర్శించారు. ఎపి కాంగ్రెస్ నాయకులతో గ్రూపు ఫొటో అహ్మదాబాద్‌లో జరుగుతున్న ఏఐసిసి సమావేశాల్లో భాగంగా సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహా, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ మీనాక్షి నటరాజన్ పాల్గొన్నారు. ఎపి కాంగ్రెస్ నాయకులతో సిఎం రేవంత్, డిప్యూటీ సిఎంలు గ్రూప్ ఫొటో దిగారు.

## పోలవరం ముంపుపై సంయుక్త సర్వే!



హైదరాబాద్ : పోలవరం ప్రా జెక్టు ముంపు ప్రభావంపై సంయుక్త సర్వే చేయాలని, ముంపు, బ్యాక్ వాటర్స్ ప్రభావంపై అధ్యయనం చేయాలని తెలంగాణ ప్రభుత్వం పోలవ రం ప్రాజెక్టు అథారిటీని కోరింది. గత ఏడాది వ రదల ప్రభావంతో ముంపునకు గురైన నేపథ్యం లో అధ్యయనం సమగ్రంగా జరగాలని తెలంగా ణ ఈఎన్సీ అనిల్ కుమార్ కోరారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ హైదరాబాద్‌లోని సెంట్రల్ వాటర్ కమిటీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం భేటీ అయింది. పోలవరం ప్రాజెక్టు అథారిటీ చైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రాజెక్టు అథారిటీ ఛైర్మన్ అతుల్ జైన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తెలంగాణ ఈఎన్సీ అనిల్, ఏపీకి చెందిన ఇద్దరు చీఫ్ ఇంజినీర్లు భేటీలో పాల్గొన్నారు. నిధులు వం టి తదితర అంశాలపై సమావేశంలో చర్చించిన ట్లు సమాచారం. కొత్తగా సర్వే అవసరం లేదని, గతంలో ఉన్న వివరాలు సరిపోతాయని ఏపీ చీఫ్ ఇంజినీర్లు వాదించగా సంయుక్త సర్వే చే యాలని పోలవరం ప్రాజెక్టు అథారిటీ నిర్ణయించింది. తెలంగాణ ప్రాంతంలో ముంపును గుర్తిం చే అంశం, పోలవరం బ్యాక్ వాటర్స్ ప్రభావం ఉండే ప్రాంతాల్లో తీసుకోవాల్సిన చర్యలపై ప్రధానంగా చర్చకు వచ్చినట్లు తెలిసింది.

## ఇంత పెద్ద ప్రమాదం అనుకోలేదు

### – పవన్ కల్యాణ్



అగ్ని ప్రమాదంలో మార్క్ శంకర్ కాళ్లు, చేతులకు కాలిన గాయాలయ్యాయని,. ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లిందని, ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. ప్రస్తుతం ఆస్పత్రిలో బ్రంకోస్కోపీ చేస్తున్నారని అన్నారు. దీర్ఘకాలంలో పిల్లాడిపై ఈ ప్రభావం ఉంటుందన్నారు. ప్రమాద తీవ్రత ఇంతలా ఉంటుందని ఊహించలేదని తెలిపారు. పెద్ద కొడుకు పుట్టినరోజే చిన్న కుమారుడికి ఇలా జరగడం దురదృష్టకరమని అన్నారు మా చిన్న కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్ లోని స్కూల్లో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మార్క్ శంకర్ క్రమంగా కోలుకొంటున్నాడు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు ప్రమాద విషయం తెలుసుకొని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఫోన్ చేసి మార్క్ ఆరోగ్య పరిస్థితి గురించి వాకబు చేసి ధైర్యం చెప్పారు. సింగపూర్ లో అవసరమైన సహకారం అందించవలసిందిగా అక్కడి హై కమిషనర్ కు దిశానిర్దేశం చేశారు. వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్ చేసి మాట్లాడారు. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# వెలిజర్ల గ్రామంలో ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి రథోత్సవం...

## - శ్రీరాముని జీవితం అందరికీ ఆదర్శం



**షాద్ నగర్ తెలంగాణ లెజెండ్ ప్రతినిధి :**
శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని వెలిజర్ల గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని ముఖ్య రహదారులపై భక్తిశ్రద్ధలతో సాగిన రథయాత్రను పెద్ద సంఖ్యలో భక్తులు తిలకించారు. ఈ సందర్భంగా పలువురు ప్రసంగిస్తూ...శ్రీరాముని ఆదర్శ జీవితం మనకు నైతిక విలువలు, ధైర్యం, ధర్మబద్ధత మరియు క్రమశిక్షణ అనే గొప్ప మార్గాలను చూపిస్తుంది. శ్రీరాముని ఆశీస్సులతో మన కుటుంబాల్లో సుఖశాంతులు నెలకొనాలని, సమాజంలో సమానత్వం, నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు.రథోత్సవం సందర్భంగా భక్తులు భక్తిగీతాలు ఆలపిస్తూ, మహిళలు బతుకమ్మలు ఆడి భక్తి ఉల్లాసంతో పాల్గొన్నారు. పుష్పాలతో అలంకరించిన రథం, విద్యుద్దీపాలతో ముస్తాబు చేసిన వీధులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్‌లు వాడ్యాల సుధాకర్ రెడ్డి, కరణం రాములు, మాజీ ఉప సర్పంచ్‌లు వెంకటయ్య, ఈరమోని రాజు, కావాలి జగన్, కావాలి చిన్న నర్సింహులు పాల్గొన్నారు. గ్రామ నాయకులు కావాలి నర్సింహులు, అనిమి గణేష్ గౌడ్, ఆర్. బాబు నాయక్, జాంగారి రవి, దొడ్డి శ్రీనివాస్, కటికెల తిరుపతి యాదవ్, జాంగారి జంగయ్య, అనిమి శివరాజు గౌడ్, దొడ్డి రవీందర్, మధుసూధన్ రెడ్డి, మేక నరేందర్ రెడ్డి, అనిమి బాలరాజు గౌడ్, దొడల వెంకటేష్ యాదవ్, పోలేపల్లి విష్ణు గౌడ్, నవీన్ బాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే, అనిమి ముకుంద గౌడ్, మట్ట వెంకటేష్ గౌడ్, కావాలి యాదయ్య, కందురి ముకుంద గౌడ్, తూప్పరి కుమార్, కావాలి జంగయ్య, మేక ప్రశాంత్ రెడ్డి, దొడాల శివ కుమార్, మంగలి నరేష్, దోడాల విష్ణు యాదవ్, తుప్పారి నరేష్, అనిమి అఖిల్ గౌడ్, సంగెం నర్సింహులు గౌడ్, జనుముల యధయ్య, కావాలి లక్ష్మయ్య, దాస్య నాయక్, శ్రీను నాయక్, తుప్పరి వెంకటయ్య, ఏర్ర పెంటయ్య, వట్టెల మహేష్ యాదవ్, కావాలి రాధాకృష్ణ, దోడాల రఘుపతి, దామర్లపల్లి యదయ్య, రవి యాదవ్, అనిమి మహేష్ గౌడ్, కటికేల నవీన్, కావాలి యుగంధర్, పల్లటి ప్రవీణ్, మట్ట జంగయ్య, సాయి, నవీన్, తమ్మలి శివ, తుప్పరీ రమేష్, వడ్ల శ్రీనివాస్, వడ్ల భాస్కర్, కమ్మరి యాదగిరి, లింగా చారి తదితరులు పాల్గొన్నారు.వెలిజర్ల గ్రామానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువకులు, యువజన సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొని ఈ రథోత్సవాన్ని విజృంభణతో నిర్వహించారు.

# బహుళ జాతి సంస్థలను పోషించేందుకు బిజెపి కుట్ర.....



**- బిజెపిపై కాంగ్రెస్ నేతల ధ్వజం..**

**- గ్యాస్, పెట్రోలు ధరలు ఎలా పెంచుతారని ప్రశ్నలు**

**- కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పి .రఘు**

**షాద్ నగర్ తెలంగాణ లెజెండ్ ప్రతినిధి:**
అధిక ధరలను సామాన్యులు, నిరుపేదల తలపై రుద్దుతూ భారతీయ జనతా పార్టీ భారత జన ద్రోహుల పార్టీగా మారుతుందని కాంగ్రెస్ నాయకులు ధ్వజమెత్తారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, గిరిజన కోఆర్డినేటర్ పి .రఘు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిరుపేదల కోసం స్వచ్ఛభారత్ తీసుకువస్తామంటూ అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ నాయకులు ధరలు పెంచుతూ దగా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే పలుమార్లు సిలిండర్, పెట్రోలు ధరలు పెంచిన ఈ ప్రభుత్వం మరోసారి పెంచి సామాన్యులను నట్టేట ముంచిందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా 16 వేల కోట్ల లీటర్ల పెట్రోలు ఇంధనాన్ని వాడడం జరుగుతుందని, ఈ ధరల పెంపు కారణంగా 32 వేల కోట్ల భారం ప్రజలపై పడుతుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా క్రూడాయిల్ ధరలు తగ్గితే ఇక్కడ మాత్రం ఇంధనం ధరలను ఇష్టారాజ్యంగా పెంచడం సిగ్గుచేటు అన్నారు. సౌర జాతి, బహుళ జాతి సంస్థలను పోషించేందుకు బిజెపి ప్రజల పట్ల నిరంకుశత్వాన్ని పాటిస్తోందన్నారు. 15 నెలల కాలంలో 9సార్లు పెట్రోల్ ధరలు పెరగడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో గ్యాస్ ధరను రూ.500కే కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని, దీనివల్ల ప్రభుత్వంపై భారం పడితే ప్రజలపై పడినట్లు కాదా.. అని ప్రశ్నించారు. అదేవిధంగా సబ్సిడీకి అవకాశం లేని ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రైల్వే స్టేషన్లు, స్టీల్ ప్లాంట్లు, విమానాశ్రయాలు.. ఇలా అన్ని రంగాలను ప్రైవేటుపరం చేసి బడా వ్యాపారాలను పోషిస్తున్న బిజెపి వ్యవహారాన్ని పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, యువనేత రాహుల్ గాంధీ పార్లమెంటులో ప్రశ్నించిన సంగతి గుర్తు చేశారు. ఇక్కడ కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదని ఢిల్లీ వెళ్లి అక్కడ సలాములు కొట్టి వస్తారే తప్ప ఇక్కడ సమస్యలు చెప్పరని ఎద్దేవా చేశారు. బిజెపిపై పోరాటానికి కాంగ్రెస్ సమాయత్తమవుతుందని, సామాన్య ప్రజలను ఇబ్బందులు పెడితే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని హెచ్చరించారు. మాజీ పురపాలక చైర్మన్ అగ్గనూరు విశ్వం, పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్యయువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందేమోహన్, గంగమోని సత్తయ్య, దిలీప్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# పెద్దరేపల్లి గ్రామంలో కొనసాగిన జైబాపు జైభీమ్ జైసంవిధాన్ కార్యక్రమం...



## - కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించిన కాంగ్రెస్ నాయకులు

**బాలానగర్ తెలంగాణ లెజెండ్ ప్రతినిధి :**
కేంద్రంలో చేతగాని బిజెపి ప్రభుత్వం ప్రజలను మత ద్వేషాలతో రెచ్చగొట్ట ప్రయత్నం చేస్తుందని, కేంద్రంలోని ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందని బాలనగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. బుధవారం ఈ మేరకు బాలనగర్ మండలంలోని పెద్దరేవల్లి గ్రామంతో పాటు తండాల్లో జైబాపు జైభీమ్ జైసంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించి పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆది రమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ నాయక్, సాదు వెంకట్ రెడ్డి, కేఎస్ఆర్ వెంకటరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, నందీశ్వర్, పెద్దరేవల్లి యాదయ్య గౌడ్, శ్రీనాథ్ పెదరా నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించినట్లు తెలిపారు.




# ఎండలు మండుతున్నాయి - కళ్లు జాగ్రత్త!

ఈ మధ్య కాలంలో తీవ్ర ఎండలతో వాతావరణం వేడెక్కిపోయింది. దక్షిణ తెలంగాణలో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల కన్నా పైగా నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, మరియు గర్భిణీ స్త్రీలు ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కూల్ గ్లాసెస్, కళ్లపై మచ్చలు పడకుండా ఉండేందుకు చెత్త నుండి దూరంగా ఉండటం అవసరం.అవసరం లేనప్పుడు ఎండలోకి వెళ్లకుండా ఉండడం, ఎక్కువగా నీటి పానీయం తీసుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలి.ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం కోసం నిదానంగా మరియు జాగ్రత్తగా ఉండాలి. వేసవి కాలంలో ఎండ నుంచి కాపాడుకునే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం లేదా స్వచ్ఛంద సంస్థలు ఉచితంగా వితరణలూ అందించాలన్నది మా ఆకాంక్ష.



# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం....

## - కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి



**రాజాపూర్ తెలంగాణ లెజెండ్ ప్రతినిధి :**
పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని... ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి అన్నారు. మంగళవారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కత్తెర కృష్ణయ్య యాదవ్ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ పరిరక్షణ పాదయాత్ర చొక్కంపేట్, దోండ్ల పల్లి, కుత్నేపల్లి, బోడగుట్ట తాండ గ్రామాల్లో నిర్వహించారు. అనంతరం చొక్కంపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మినాక్షి ఎంట్రీతో మారుతున్న సెంట్రల్ వర్శిటీ సీన్..

**హైదరాబాద్:** తెలంగాణలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వ్యవహారం రోజురోజుకి వివాదాస్పదమవుతోంది. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములను కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మకానికి పెట్టారన్న వార్తలపై రాష్ట్రంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. సెంట్రల్ వర్శిటీ విద్యార్థుల నుంచి మొదలుకొని ప్రతిపక్షాలు, పర్యావరణవేత్తలు, సినీ రంగ ప్రముఖుల వరకు అంతా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.అంతేకాదు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థుల ఆందోళనతో పాటు విషయం సుప్రీంకోర్టు వరకు వెళ్లడంతో వ్యవహారం కాస్త సీరియస్ అయ్యింది. దీంతో రేవంత్ సర్కార్ మంత్రుల కమిటీని వేసి దిద్దుబాటు చర్యలు చేపట్టినా అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయిందని.. ఈ విషయంలో పరిస్థితి చేయిదాటిపోయిందనే వార్తలు పొలిటికల్ సర్కిల్స్ లో విన్పించాయట. సున్నితమైన వ్యవహారాన్ని సీఎం రేవంత్ స్మూత్ గా డీల్ చేయలేదంటూ వచ్చిన విమర్శల నేపథ్యంలో హైకమాండ్ దూతగా.. రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఎంట్రీ ఇచ్చారనేది పార్టీ ఇన్‌సైడ్ టాక్.తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షీ నటరాజన్ భూముల వివాదంపై సీరియస్ గా దృష్టి సారించారట. హైకమాండ్ దూతగా నేరుగా సచివాలయానికి వెళ్లి మంత్రులతో సమీక్ష నిర్వహించారు మీనాక్షి. ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీతో సమావేశమై కంచె గచ్చిబౌలి భూముల వివాదంపై ఆరా తీశారట.భూముల యాజమాన్య హక్కుల నుంచి మొదలు వివాదం వరకు అన్ని విషయాలను మంత్రులను అడిగి తెలుసుకున్నారట. ఇక కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థతో, ఆ తరువాత ప్రజా సంఘాలతో వరుస సమావేశాలు నిర్వహించిన మీనాక్షీ నటరాజన్ దీనిపై అధిష్టానానికి నివేదిక ఇచ్చేందుకు సిద్ధమయ్యారట.ఇంతవరకు బాగానే ఉన్నా..మీనాక్షీ నటరాజన్ వ్యవహారం ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలను ఆందోళనకు గురిచేస్తోందట. గాంధీ భవన్ కు పరిమితం కావాల్సిన మీనాక్షి.. ఏకంగా అధికారిక సచివాలయానికి రావడంపై సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులు విస్మయం వ్యక్తం చేస్తున్నారన్న చర్చ జరుగుతోంది. భూముల వ్యవహారంపై ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీతో అధికారికంగా ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించాల్సి ఉంటుంది.కానీ కేవలం పార్టీ ఇంచార్జీగా ఉన్న మీనాక్షీ నటరాజన్ మంత్రుల కమిటీతో సమీక్ష నిర్వహించడం? అదీ అధికారిక సచివాలయంలో జరగడం ఏంటని అంతా అవాక్కవుతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఢిల్లీ పెద్దల ఆదేశాలతోనే మీనాక్షీ ఇలా చేశారా.. లేదంటే తనంతకు తానే ఈ నిర్ణయం తీసుకున్నారా అని మంత్రులు ఆరా తీస్తున్నారంట. అసలు సచివాలయంలో మీటింగ్ వెనుక ఏం జరిగింది.. దానికి దారితీసిన పరిస్థితులను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారంట మంత్రులు.పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీగా ఉన్న మీనాక్షీ నటరాజన్.. సచివాలయానికి వచ్చి మరీ అధికారిక సమీక్ష నిర్వహించారంటే తమ ప్రభుత్వ సమర్థతపై అధిష్టానానికి నమ్మకం లేదా అన్న సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారట మంత్రులు. అందులోను భూముల వ్యవహారాన్ని సరైన పద్ధతిలో తాము డీల్ చేయలేకపోయామా అన్న డైలమాలోనూ పడ్డారట అమాత్యులు.అయితే మీనాక్షీ నటరాజన్..అధికారిక కార్యక్రమాల్లో కలగజేసుకోవడం.. భూముల వ్యవహారానికే పరిమితం అవుతారా.. లేదంటే ఇకపై అన్ని ప్రభుత్వ వ్యవహారాల్లో ఆమె తలదూరుస్తారా అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారట మంత్రులు. ఇలా పార్టీ ఇంచార్జీ సచివాలయానికి వచ్చి అధికారిక సమీక్ష నిర్వహించడంతో ఇప్పటికే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయని ఆందోళన చెందుతున్న ప్రభుత్వ పెద్దలు, మంత్రులు.. ఇలాగే కంటిన్యూ అయితే మాత్రం కష్టమేనన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారంట.మొత్తానికి భూముల వ్యవహారంలో అధిష్టాన దూతగా మీనాక్షి నటరాజన్ ఎంట్రీతో రాబోయే రోజుల్లో ఏం జరగబోతుందన్న చర్చ పార్టీ వర్గాల్లోనే ప్రభుత్వంలోనూ చర్చ నడుస్తోంది. పార్టీ వ్యవహారాల ఇంచార్జీ గాంధీ భవన్ కు పరిమితం కాకుండా సెక్రెటరియేట్ వరకు వచ్చారంటే ప్రభుత్వ సమర్ధతపై నమ్మకంలేకనా? లేదంటే తమ పాలనపై ఢిల్లీ పెద్దలకు అనుమానమా అనే ఆందోళన మంత్రుల్లో కనిపిస్తోందంట.. మరి ఈ విషయం ఎటు నుంచి ఎటు వెళ్తుందో చూడాలి..**రాహుల్ ఆరా** మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు కూడా కంచ గచ్చిబౌలి భూముల రచ్చను రాహుల్ గాంధీకి చేరవేశారు. ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేయగా.. హరీశ్‌రావు నేరుగా రాహుల్‌గాంధీకి లేఖ రాశారు. ఈ పరిణామాలతో కంచ గచ్చిబౌలి భూవివాదం ఢిల్లీ ఏఐసీసీ భవనాన్ని టచ్ చేసింది.అసలు తెలంగాణలో ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు నేరుగా రాహుల్ గాంధీ రంగంలోకి దిగారట. హెచ్‌సీయూతో రాహుల్‌కు ప్రత్యేక అనుబంధం ఉండటంతో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌కు ఫోన్ చేసి విషయంపై ఆరా తీశారట. రాహుల్ గాంధీ ఆదేశాలతో మీనాక్షి వెంటనే హైదరాబాద్‌కు వచ్చి మంత్రుల దగ్గర ఆ వివరాలు సేకరించారు.తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ వాస్తవానికి ఏప్రిల్ 16న హైదరాబాద్ వచ్చేందుకు షెడ్యూల్ ప్రిపేర్ చేసుకున్నారు. కానీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాలతో ఆగమేఘాల మీద మీనాక్షి శుక్రవారం రాత్రే మధ్యప్రదేశ్ నుంచి రైల్లో బయలుదేరి హైదరాబాద్ వచ్చారు.

# ఐదు లక్షల్లో ఇందిరమ్మ ఇళ్లు...

**కరీంనగర్:** ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం, నిలువ నీడలే నిరుపేదల స్వంత ఇంటి కళను నిజం చేసేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టింది. ఐదు లక్షల వ్యయంతో 418 చదరపు అడుగుల్లో మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి లబ్ధిదారులకు అవగాహన కల్పించే పనిలో నిమగ్నమైంది.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ పనులను వేగవంతం అయ్యాయి. లబ్ధిదారులకు అవగాహన కల్పించి పనులు శరవేగంగా పూర్తి చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. అందులో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్ లో గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో 418 చదరపు అడుగుల్లో ఐదు లక్షల వ్యయంతో సింగిల్ బెడ్ రూమ్, హాల్, కిచెన్, లోపల బయట బాత్ రూమ్ ల సౌకర్యంతో ఇందిరమ్మ మోడల్ ఇల్లు నిర్మించారు. త్వరలో వీటిని ప్రారంభించేందుకు సిద్ధం చేస్తున్నారు. మోడల్ ఇందిరమ్మ ఇల్లును చూపించి లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ళను పూర్తిచేసేందుకు కృషి చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసింది. అయితే పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి నిలువ నీడలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇళ్ళ నిర్మాణం చేపట్టే బాధ్యత ప్రభుత్వం చేపట్టింది.ఇప్పటికే కొన్ని గ్రామాల్లో ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి పునాదులు తీయగా మరికొన్ని గ్రామాల్లో లెంటల్ లేవల్ వరకు నిర్మాణం జరిగింది. అయితే లబ్ధిదారులందరు శరవేగంగా పనులు చేపట్టేందుకు ప్రతి మండలంలో మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నారు. కరీంనగర్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల కోసం లక్షా 48 వేల 471 దరఖాస్తులు చేసుకున్నారు.వారందరికీ ఒకేసారి ఇల్లు మంజూరు చేసే అవకాశం లేకపోవడంతో తొలి విడతగా ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని ఆ గ్రామంలో పూర్తిస్థాయిలో పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నారు. ప్రస్తుతం కరీంనగర్ జిల్లాలో 15 మండలాల్లోని 15 గ్రామాల్లో 2027ఇల్లు మంజూరు చేశారు. అవి త్వరితగతిన నిర్మాణం చేపట్టి పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేస్తున్నారు.ప్రస్తుతం అన్నింటి ధరలు పెరిగిన నేపథ్యంలో ఐదు లక్షలతో సింగిల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించడం కష్టమే అంటున్నారు అధికారులు. అయినా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకోవడంతో ఐదు లక్షల వ్యయంతో 418 చదరపు అడుగుల్లో సింగిల్ బెడ్ రూమ్ హాల్ కిచెన్ లోపల బయట బాత్ రూమ్ లతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని కరీంనగర్ జిల్లా గృహ నిర్మాణ సంస్థ డిఎం గంగాధర్ స్పష్టం చేశారు.పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి మండలంలో ఒక మోడల్ ఇల్లు నిర్మించి లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మరో 15 రోజుల్లో కరీంనగర్ కలెక్టరేట్ లో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం చేస్తామని చెప్పారు. ఐదు లక్షల వ్యయంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వడం నిరుపేదలకు నిజంగా వరంలాంటిదేనని తెలిపారు.

# దాది రతన్ మోహినీ జీ మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి సంతాపం

**హైదరాబాద్:** బ్రహ్మకుమారీస్ గ్లోబల్ సెంటర్ల చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ హెడ్గా సేవలందించిన రాజయోగిని దాది రతన్ మోహినీ జీ గారి మృతిపట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.
దాది జీ జీవితం ఆదర్శాత్మకమైనది, ఆమె ఆధ్యాత్మిక బలానికి, నిర్మలత్వానికి, మరియు విశ్వ సోదరభావానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఆమె భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా 140కి పైగా దేశాల్లో విస్తరించి, సమాజానికి శాంతి మరియు మానవతా విలువల సందేశాన్ని అందించారని కొనియాడారు. దాది గారి మృతి రాష్ట్రానికి, దేశానికి విశ్వ ఆధ్యాత్మికతకు తీరని లోటని పేర్కొంటూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆమె జీవితం ప్రతి ఒక్కరికి మార్గదర్శిగా నిలుస్తుందన్నారు.

# దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న ఉద్యాన పంటలను దృష్టిలో ఉంచుకుని, అలాగే భవిష్యత్తులో పండ్ల ఎగుమతి, దిగుమతులకు తగ్గట్లు.. అత్యాధునిక సౌకర్యాలతో, అంతర్జాతీయ స్థాయిలో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్‌ను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. హైదరాబాద్ శివార్లలోని కొహెడలో రూ.1,901.17 కోట్లతో 199.12 ఎకరాల్లో అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్ నిర్మించడానికి ప్రతిపాదనలు రెడీ అయ్యాయి. మార్కెటింగ్‌శాఖ డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్(డీపీఆర్)ను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం అనంతరం పనులు మొదలుకానున్నాయి. 1986లో హైదరాబాద్‌లోని కొత్తపేటలో 22 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు చేశారు. రద్దీ సమస్య దృష్ట్యా దాన్ని 2021లో కొహెడకు తరలించారు. తాత్కాలిక షెడ్లను నిర్మించగా వర్షాలు, గాలికి కూలిపోయాయి. దీంతో మార్కెట్‌ను బాటసింగారం హెచ్‌ఎండీఏ లాజిస్టిక్ పార్కులోకి మార్చారు. ఇప్పుడు కొహెడలో ఏకంగా 199 ఎకరాల్లో మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వం నడుంబిగించింది. ప్రస్తుతం ఢిల్లీలో 100 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్ ఉంది. కొహెడలో మార్కెట్ నిర్మాణం పూర్తి అయితే.. ఢిల్లీని మించి దేశంలోనే అతి పెద్ద ఫ్రూట్ మార్కెట్‌గా హైదరాబాద్ నిలుస్తుంది. 199 ఎకరాల్లో ఎలాంటి సౌకర్యాలంటే.. 48.71 ఎకరాల్లో పండ్ల వ్యాపారానికి అవసరమైన మౌలిక వసతులను నిర్మిస్తారు. రోడ్ల కోసం 56.05 ఎకరాలు కేటాయించారు. టోల్‌గేట్, నాలా, గ్రామరోడ్డు వంటివాటికి 17.27 ఎకరాలు, పార్కింగ్ స్థలానికి 16.59 ఎకరాలు కేటాయిస్తారు. పూలు, డ్రైఫ్రూట్స్, పాడి, చేపలు, పౌల్ట్రీ, మాంసం, ఫ్రోజెన్, ప్యాక్ బాటిల్ ఫుడ్స్ వంటి ఉత్పత్తులకు 10.98, కోల్డ్‌స్టోరేజీలకు 9.50 ఎకరాలను కేటాయించనున్నారు. వీటితో పాటు.. పండ్ల రిటైల్ జోన్, సామగ్రి నిల్వ, ప్రాథమిక శుద్ధి, వివిధ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, పరిపాలన భవనం, ప్రయోగశాలలు, విశ్రాంతిగృహాలు, అగ్నిమాపక, పోలీసుస్టేషన్, ఆరోగ్యకేంద్రం, దుకాణాల సముదాయం, ఘనవ్యర్థాల నిర్వహణ, విద్యుత్ సబ్‌స్టేషన్ వంటి నిర్మాణాలు చేపడతారు. వంద అడుగుల ఎత్తులో 19,375 చదరపు అడుగుల స్థలంలో నిర్మించే టవర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఇందులో 4 అంతస్తులను వ్యాపార సంస్థలకు కేటాయిస్తారు. ఆరు హై-స్పీడ్ ప్యాసింజర్ లిఫ్ట్‌లు, హెలిప్యాడ్‌లు ఉంటాయి. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య, ఎగుమతి సంస్థలకు లీజుపై స్థలాలను కేటాయించనున్నారు. రూ. 350 కోట్లను భూసేకరణకు వెచ్చిస్తున్నారు. రూ. 1,694.74 కోట్లతో నిర్మాణ పనులు, ఐటీ సౌకర్యాలు కల్పిస్తారు

# ఉత్తర తెలంగాణకు మరిన్ని మౌలిక సౌకర్యాలు

**అదిలాబాద్:** హైదరాబాద్ నగరం నుండి ఉత్తర తెలంగాణ జిల్లాలకు రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సికింద్రాబాద్ ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట ఔటర్‌రింగ్ రోడ్డు వరకు నిర్మించ తలపెట్టిన ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టుకు భూసేకరణ సమస్యలు ఇంకా వీడడం లేదు. ఈ కీలకమైన ప్రాజెక్టు మొదటి దశలో భాగంగా ప్రైవేటు ఆస్తుల సేకరణకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ.. రక్షణ శాఖ భూముల బదలాయింపు ప్రక్రియలో జరుగుతున్న జాప్యం ప్రాజెక్టు పురోగతికి అడ్డంకిగా మారింది. కేంద్ర ప్రభుత్వం నుండి సూత్రప్రాయంగా ఆమోదం లభించినప్పటికీ.. భూమిని హెచ్‌ఎండీఏకు అప్పగించే విషయంలో ఇంకా స్పష్టత రాకపోవడంతో టెండర్ల ప్రక్రియ ప్రారంభం కాలేదు. ఈ భూసేకరణ ప్రక్రియ పూర్తిగా పూర్తయితేనే టెండర్లు పిలిచేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ)కు అవకాశం లభిస్తుంది. ప్యారడైజ్ జంక్షన్ నుంచి డెయిరీఫాం వరకు 5.4 కిలోమీటర్ల పొడవైన ఒక ఎలివేటెడ్ కారిడార్‌తో పాటు, ప్యారడైజ్ నుంచి శామీర్‌పేట అవుటర్ రింగ్ రోడ్డు ఇంటర్‌ఛేంజ్ వరకు 18.10 కిలోమీటర్ల మేర మరో భారీ ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించేందుకు ప్రభుత్వం ఏడాది క్రితమే శంకుస్థాపన చేసింది. శామీర్‌పేట కారిడార్ ప్రాజెక్టు కోసం సుమారు 197 ఎకరాల భూమిని సేకరించాలని అధికారులు ప్రణాళికలు రూపొందించారు. అత్యధికంగా, అంటే 113.48 ఎకరాల భూమి రక్షణ శాఖ నుండి సేకరించాల్సి ఉంది. రక్షణ శాఖ నుండి తీసుకునే భూమికి సమానమైన విలువ కలిగిన భూమిని మరో ప్రాంతంలో ప్రభుత్వం వారికి కేటాయించవలసి ఉంటుంది. ఇప్పటికే హెచ్‌ఎండీఏ పలు ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను రక్షణ శాఖకు ప్రతిపాదించింది. ఈ భూమి గుర్తింపు మరియు బదిలీ ప్రక్రియలో జరుగుతున్న ఆలస్యం కారణంగా ప్రాజెక్టు యొక్క మిగిలిన పనులు కూడా నెమ్మదిగా సాగుతున్నాయి. అంతేకాకుండా.. రక్షణ శాఖకు చెందిన భూముల్లో ఒకచోట 5 లక్షల గ్యాలన్ల సామర్థ్యం కలిగిన తాగునీటి సరఫరా రిజర్వాయర్ .. మరొక చోట 2.5 లక్షల గ్యాలన్ల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్‌తో పాటు కొన్ని భవనాలు కూడా ఉన్నాయి. ఈ రిజర్వాయర్‌లకు, భవనాలకు ప్రత్యామ్నాయంగా వేరే చోట స్థలం కేటాయించి అక్కడ కొత్త రిజర్వాయర్‌లు.. భవనాలు నిర్మించి రక్షణ శాఖకు అప్పగించవలసి ఉంటుంది. ఈ సంక్లిష్టమైన ప్రక్రియ మొత్తం పూర్తయితేనే రక్షణ శాఖ నుండి ఈ ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో గ్రీన్‌సిగ్నల్ వచ్చే అవకాశం ఉందని ఒక ఉన్నతాధికారి తెలిపారు. ఈ ప్రక్రియకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు నిర్మాణ పనులతో పాటు భూసేకరణ కోసం మొత్తం సుమారు రూ. 3619 కోట్లు ఖర్చు చేయనున్నారు. ప్యారడైజ్ నుంచి డెయిరీఫాం వరకు నిర్మించనున్న 5.4 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ కోసం హెచ్‌ఎండీఏ ఇప్పటికే టెండర్లను ఆహ్వానించింది. ఈ టెండర్లను ఎలక్ట్రానిక్ ప్రొక్యూర్‌మెంట్ విధానంలో పిలిచారు. ఈ నెల 15వ తేదీన ఈ టెండర్లను తెరవనున్నారు. మొదట.. సాంకేతిక అర్హతలు కలిగిన సంస్థల బిడ్‌లను పరిశీలిస్తారు. ఆ తర్వాత అర్హత సాధించిన సంస్థల ధరల బిడ్‌లను తెరుస్తారు. అత్యల్ప ధరకు కోట్ చేసిన సంస్థ ఎల్1గా నిలిచి ఈ ప్రాజెక్టు పనులను దక్కించుకుంటుంది. ఈ కారిడార్ అందుబాటులోకి వస్తే.. 44వ జాతీయ రహదారిలో మేడ్చల్, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ వైపు వెళ్లే వాహనాల రాకపోకలు ఎంతో సులభతరం కానున్నాయి. ఈ ప్రాజెక్టు కోసం సుమారు రూ. 652 కోట్లు .. భూసేకరణతో కలిపి మొత్తం రూ. 1550 కోట్లు ఖర్చు చేయనున్నారు.

## ఎమ్మెల్యే ఫొటోలను ప్రొఫైల్ ఫొటోగా వాడుకుని..

## - 26 మంది యువతులను పెళ్లి పేరుతో నమ్మించి..

**హైదరాబాద్:** టెక్నాలజీ అందుబాటులోకి వచ్చాక మోసాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. సోషల్ మీడియా ఉపయోగించుకుని మోసాలకు తెగబడుతున్నారు కొందరు వ్యక్తులు. తాజాగా ఓ వ్యక్తి ఏకంగా ఎమ్మెల్యే ఫొటోలను ప్రొఫైల్ పిక్ గా వాడుకుని యువతులను బురిడీ కొట్టించాడు. ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 26 మంది యువతులను పెళ్లి పేరుతో నమ్మించి



డబ్బులు దండుకున్నాడు. దీనికోసం షాది డాట్ కామ్ ను ఉపయోగించుకున్నాడు. షాది డాట్ కామ్ మోసగాడి కేసులో సంచలన విషయాలు వెలుగుచూశాయి. ఐదు రోజుల కస్టడీ తీసుకుని విచారణ చేస్తున్న జూబ్లీహిల్స్ పోలీసులు. యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఫోటోను వాడుకున్నట్లు నిందితుడు జోగాడ వంశీకృష్ణ అలియాస్ హర్ష వెల్లడించాడు. నాలుగు రాష్ట్రాల్లో 26 మంది యువతులను పెళ్లి పేరుతో నమ్మించి డబ్బులు దండుకున్నట్టు విచారణలో తేలింది. యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తో పాటు కాకినాడలో ఒకే కాలేజీలో చదివిన వంశీకృష్ణ. 2016 నుంచి గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఫోటోను తన ప్రొఫైల్ ఫోటోగా వాడినట్లు వంశీ కృష్ణ తెలిపాడు. మోసాల కోసం స్నేహితుల పేర్లతో మూడు సిమ్ కార్డులు వాడినట్లు పోలీసులు గుర్తించారు.

## ఆరోగ్య అవగాహనపై 2 కె రన్

**కాకినాడ:** మంచి ఆహారపు అలవాట్లతో ఆరోగ్య జీవనం గడపవచ్చునని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కాకినాడ సూర్య గ్లోబల్, టీమ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో హాస్పటల్ నుండి నాగమల్లి తోట జంక్షన్ వరకు ఆరోగ్య అవగాహన పై 2 కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ మాట్లాడుతూ ప్రతి మనిషి చిన్న వయసు నుండి ప్రతిరోజూ వ్యాయామం, పోషకాలు కలిగిన సంప్రదాయ ఆహారం తీసుకోవాలని అన్నారు. సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్,హాస్పటల్ చైర్మన్ డాక్టర్ ఃష్ట్ర.ఖ.ా.వీర్రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలంటే పోషకాలతో కూడిన ఆహారం,వ్యాయామం దినచర్యలో భాగం కావాలని పిలుపునిచ్చారు. ఇంటి పునాది గట్టిగా ఉంటేనే ఇల్లు ఎక్కువ రోజులు దృఢంగా ఉండగలదని అదే రీతిలో ప్రతి మనిషి చిన్న వయసు నుండి అనగా పుట్టిన నాటి నుండి పౌష్టిక ఆహారం తింటూ సమయానికి రక్షణ టీకాలు వేయించుకుంటూ భవితవ్యాన్ని బలపరుచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా. అడ్డాల సత్యనారాయణ, డా. చప్పిడి వెంకటేశ్వరరావు,హాస్పటల్ వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు..

## యువకుడి అవయవ దానం

**విశాఖపట్నం:** విశాఖలోని ఎంజిఎం సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ అయిన 22 ఏళ్ల యువకుడు ఆశిష్ చువాల్సింగ్ అవయవదానం చేయడానికి అయన కుటుంబం అంగీకరించింది. ఒడిశాలో సునాబెడా గ్రామానికి చెందిన ఆశిష్ ప్రమాదవశాత్తు అస్వస్థతకు గురికావడంతో ఈనెల రెండో తేదీన విశాఖలో ఎంజిఎం సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం చేరాడు. వెంటిలేటర్ పై మూడు రోజులు చికిత్స పొందాడు. వైద్యులు ఎంత ప్రయత్నించినా ఫలితం కనిపించలేదు. బ్రెయిన్ డెడ్ ఐనట్లు వైద్యులు నిర్ధారించారు. వారి కుటుంబ సభ్యులు ఆశిష్ అవయవాలు దానం చేసేందుకు ఒప్పుకున్నారు. ఈ యువకుడు గుండె, ఊపిరితిత్తులు, కాలేయం, మూత్రపిండాలు, చిన్న ప్రేగు మరియు క్లోమం దానం చేశారు. దీంతో విశాఖపట్నంలోని వివిధ ప్రాంతాల్లో వాటి అవసరం వున్నవారికి పంపించారు. ఆసుపత్రి యాజమాన్యం , సిబ్బంది ఘనంగా తుదివీడ్కోలు పలికి , ఆయన ధాతృత్వం పదిమందికీ ఆదర్శం కావాలని ఆకాంక్షించారు.


## చిన్నంపల్లెలో ఉద్రిక్తత



**అన్నమయ్య:** ఓబులవారిపల్లి మండలం పెద్దవరంపాడు రెవెన్యూ గ్రామంలోని చిన్నంపల్లె లో ఉద్రిక్తత నెలకొంది. సర్వే నెంబర్ 2202 లో స్థానికేతరులు జేసిబి తో భూ అక్రమ చేస్తుండగా, గ్రామ పరిధిలో ని దళితులు అడ్డుకున్నారు. సోమవారం రెవిన్యూ అధికారులకు దళితులు అర్జీ ఇవ్వగా,మంగళవారం స్థానికేతరులు జేసిబి తో ప్రభుత్వ భూముల చదును చేయబోయారు. రెవెన్యూ అధికారులు దళితులను వెళ్ళిపోవాలని చెప్పి,జెసిబి ని పంపక పోవడంతో దళితులు వాగ్వాదానికి దిగారు.

# నేడు కేంద్ర మాజీ మంత్రి టైగర్ ఆలె నరేంద్ర వర్ధంతి

ఆలే నరేంద్ర అలియాస్ టైగర్ నరేంద్ర అంటే తెలంగాణ ప్రజలకు పరిచయం అవసరం లేని వ్యక్తి...ఆలె నరేంద్ర 1946, ఆగష్టు 21న హైదరాబాదులోని నారాయణగూడలో పుష్పవతి, రామలింగం దంపతులకు జన్మించారు. ఇంటి పేరు ఆలె బదులు అంతా టైగర్ నరేంద్ర అని పిలిచేవారు. స్థానికంగా హైదరాబాదులోనే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బియస్సీ పూర్తిచేశారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ క్రియా శీలక కార్యకర్తగా పదిహేడేళ్ల వయసులో రాజకీయాల్లోకి వచ్చారు. సిమ్లా ఒప్పందానికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో పాల్గొని తీహార్ జైల్లో నెలపాటు శిక్షననుభవించారు. 1975లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఉద్యమించి 18 నెలలపాటు జైల్లో ఉన్నారు. 1969–1972 వరకూ జన్‌సంఘ్‌కు ఫుల్‌టైమర్‌గా పని చేశారు. జనసంఘ్ జనతా పార్టీలో విలీనమైన తర్వాత 1980లో మొదటిసారిగా ఆ పార్టీ అభ్యర్థిగా హైదరాబాద్ పార్లమెంట్‌కు పోటీ చేసి ఓడిపోయారు. 2003 వరకు భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ విభాగములో చెప్పుకోదగిన పాత్ర పోషించారు. నరేంద్ర 2004 సార్వత్రిక ఎన్నికలకు ముందు బీజేపీ నుండి బయటికి వచ్చి ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధనకై తెలంగాణ సాధన సమితి అనే ఒక రాజకీయ వేదికను ప్రారంభించాడు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం పతాకస్థాయిలో ఉన్న దశలో తను స్థాపించన వేదికను కె.చంద్రశేఖరరావు ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర సమితిలో విలీనం చేశారు. ప్రారంభం నుంచి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన నరేంద్ర 1983 నుంచి 1994 మధ్యకాలంలో భారతీయ జనతా పార్టీ తరఫున ఆంధ్రప్రదేశ్ శాసనసభకు హిమాయత్‌నగర్ నియోజకవర్గం నుంచి మూడు పర్యాయాలు ఎన్నికైనాడు. 1978లో ఖైరతాబాదు నియోజకవర్గంలో పోటీ చేసి కాంగ్రెస్ పార్టీకి చెందిన పి.జనార్ధనరెడ్డి చేతిలో కేవలం 659 ఓట్ల తేడాతో ఓడిపోయారు. 1980లో హైదరాబాదు లోక్‌సభ నియోజకవర్గంలో పోటీ చేసి కాంగ్రెస్ పార్టీకి చెందిన కె.ఎస్.నారాయణ చేతిలో పరాజయం పొందారు. 1983లో హిమయత్ నగర్ శాసనసభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి పి.ఉపేంద్ర పై గెలుపొంది శాసనసభలో అడుగుపెట్టారు. 1985లో మళ్ళీ అదే స్థానం నుంచి పోటీ చేసి కె.ప్రభాకరరావుపై గెలుపొందాడు. 1992లో హిమయత్ నగర్ శాసనసభ నియోజకవర్గంలో గెలుపొంది మూడవసారి శాసనసభలో అడుగుపెట్టాడు. 1994లో తెలుగుదేశం పార్టీకి చెందిన కృష్ణయాదవ్ పై ఓడిపోయాడు. 1999లో భారతీయ జనతా పార్టీ తరఫున లోక్‌సభకు కాంగ్రెస్ పార్టీకి చెందిన బాగారెడ్డిపై విజయం సాధించి తొలిసారి లోక్‌సభ సభ్యులైయ్యారు. 2003 వరకు భారతీయ జనతా పార్టీలో మంచి పేరు సంపాదించుకొని అభిమానులచే టైగర్‌గా



పిలుపించుకున్నాడు. ప్రత్యేక తెలంగాణా వాదంతో కె.చంద్రశేఖర్ రావు ప్రారంభించిన పార్టీలో చేరి ఆ పార్టీలో రెండో ముఖ్య నాయకుడిగా వ్యవహరించారు. 2004లో మళ్ళీ మెదక్ నియోజకవర్గం నుంచి తెలంగాణ రాష్ట్ర సమితి తరఫున పోటీ చేసి భారతీయ జనతా పార్టీకు చెందిన పి.రామచంద్రారెడ్డిపై 1,23,756 ఓట్ల మెజారిటీతో గెలిచి రెండో పర్యాయం లోక్‌సభలో అడుగుపెట్టడమే కాకుండా మే 23 న కేంద్రంలో మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యుపిఏ ప్రభుత్వంలో గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిపదవిని పొందారు. నకిలీ వీసా కేసులో చిక్కుకొని ఏప్రిల్ 2007లో తెలంగాణా రాష్ట్ర సమితి నుంచి బహిష్కృతుడై , ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర సమితి (నరేంద్ర) అనే కొత్త పార్టీని స్థాపించాడు. ఆ పార్టీకి జనాదరణ లభించకపోవడంతో 2008 జనవరి 8న హైదరాబాదులో మాయావతి సమక్షంలో బహుజన సమాజ్ పార్టీలో చేరారు. అమెరికాతో అణుఒప్పందం విషయంలో వామపక్షాలు యు.పి.ఏ.ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించుకున్న పిదప జరిగిన పరిణామాలతో నరేంద్ర యు.పి.ఏ.ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి ఆ అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరాడు. 2009 ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభకు ఎన్నికైయ్యాడు. అనంతర కాలంలో భారతీయ జనతా పార్టీలో చేరి పనిచేశాడు. అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌కు చెందిన నాంపల్లి లోని కేర్ ఆసుపత్రిలో ఏప్రిల్ 9, 2014న మరణించారు.

# బెల్ట్ షాపులను అరికట్టాలి



**నరసాపురం:** మద్యం బెల్టు షాపులు తక్షణ అరికట్టాలని ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తిగా నరసింహమూర్తి డిమాండ్ చేశారు ఈరోజు నరసాపురం ఎక్సైజ్ కార్యాలయం వద్ద కల్లుగీత కార్మికులు మోకులు ధరించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుత్తిగ నరసింహమూర్తి మాట్లాడుతూ జిల్లాలో ఐదు వేలకు పైగా రాష్ట్రంలో 70 వేలకు పైగా బెల్ట్ షాపులు ఉన్నాయని ఎక్సైజ్ డిపార్ట్మెంట్ చోద్యం చూస్తుందని. రాష్ట్రంలో అక్రమ మద్యం వరదల పారుతుంటే అరికట్టాల్సిన కూటమి ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. తాటికల్లు అమ్మకాలు లేకుండా మా బ్రతుకులను నాశనం చేస్తున్న బెల్ట్ షాపులను వెంటనే అరికట్టాలని. కల్లుగీత కుటుంబాలను ఆదుకోవాలని. వృత్తి చేస్తున్న వారందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బెల్ట్ షాపులు రాత్రి పగలు అని తేడా లేకుండా రోడ్డు పక్కనే కుర్చీలు టేబుల్స్ వేసుకుని యదేచ్చగా అమ్ముతుంటే అరికట్టే ధైర్యం ప్రభుత్వానికి లేదా అని ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి బెల్ట్ షాపులు నిర్వహిస్తే బెల్టు తీస్తామని హెచ్చరికలు ఏమయ్యాయి అని. నరసాపురం ఏరియాలో మంచినీరు లేక గ్రామాలు ఎన్నో ఉన్నాయని బెల్టు షాపులు లేని గ్రామం కానీ. మద్యం దొరకని గ్రామం కానీ ఎన్నో ఉన్నాయని అన్నారు .ఈ కార్యక్రమంలో నరసాపురం డివిజన్ కార్యదర్శి రాష్ట్ర ఉపాధ్యక్షులు బొక్క చంటి తదితర కల్లుగీత కార్మికులు పాల్గొన్నారు. అనంతరం ఎక్సైజ్ సీఐ రాంబాబుకు మెమె??ండం అందించారు.

# బీఆర్ఎస్ వరంగల్ సభను విజయవంతం చేయాలి

**హైదరాబాద్:** పండుగ వాతావరణంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం తెలంగాణ భవన్ లో గ్రేటర్ హైదరాబాద్ స్థాయి పార్టీ ముఖ్య నాయకుల సమావేశం మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు అ లు సురభి వాణి దేవి, శంభీపూర్ రాజు, దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, మాధవరం కృష్ణారావు, పలు నియోజకవర్గ ఇంచార్జి లు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని డివిజన్ లలో పార్టీ పతాకాలను ఆవిష్కరించడం జరుగుతుందని అన్నారు. పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా అదేరోజు వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్లనున్నట్లు చెప్పారు. బహిరంగ సభకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసేందుకు రేపటి నుండి నియోజకవర్గ స్థాయి సమావేశాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 20 వ తేదీన గ్రేటర్ హైదరాబాద్ జనరల్ బాడీ నిర్వహించడం జరుగుతుందని, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిధిగా హాజరవుతారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి గా కేసీఆర్ నాయకత్వంలో ఆదర్శవంతమైన పాలనతో అభివృద్ధి లో దేశానికే తెలంగాణ ను రోల్ మోడల్ గా నిలిపారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని పేర్కొన్నారు. వరంగల్ లో జరిగే పార్టీ రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో హాజరై కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలని పిలుపునిచ్చారు.

# ఉపాధి హామీ బకాయి వేతనాలు రెండు కోట్ల చెల్లించాలి?.

## - సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి డిమాండ్

**పరవాడ:** గ్రామీణ ఉపాధి హామీ కార్మికుల బకాయి వేతనాలు మండలంలో రెండు కోట్ల రూపాయలు చెల్లించాలి. పథకాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. పరవాడ మండలం రావాడ పంచాయతీ రేఖ వాన పాలెం గ్రామంలో ఉపాధి హామీ కార్మికుల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని పథకాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని , ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్లో రెండు లక్షల కోట్లు కేటాయించాలని కుటుంబానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పని ప్రదేశంలో నిరసన కార్యక్రమం సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం గని శెట్టి మాట్లాడుతూ రూ 600 రోజుకి వేతనం చెల్లించాలని పే స్లిప్పులు ఇవ్వాలని గని శెట్టి డిమాండ్ చేశారు. చేసిన పనులకు మండలంలో రెండు కోట్ల రూపాయలు బిల్లులు చెల్లించక పోవడంతో కూలీల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం తక్షణమే సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూలిలకు సకాలంలో బిల్లులు చెల్లించడం లెదన్నారు గత మూడు సంవత్సరాలుగా బడ్జెట్లో నిదులకు కోత విదించి మేటిరియల్ చార్జీలు పెంచేసారని తెలిపారు దింతో ముందుగా కాంట్రాక్టర్లుకు బిల్లులు ముందు చెల్లించి కూలీలను తర్వాత చెల్లిస్తున్నారని తెలిపారు, 40 శాతం సమ్మర్ ఎలవెన్సులు అధికంగా చెల్లించాలన్నారు. పని ప్రదేశంలో మెడికల్ కిట్లు, టెంటు, మంచినీరు, ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తట్టా, పారా, గునపాపం టెంట్లు వంటి వాటికి కోత పెట్టారని తెలిపారు. రవాణా చార్జీలు కూడా ఎత్తివేయడం దుర్మార్గం అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం పథకాన్ని నిర్వీర్యం చేసే చర్యలను కార్మికులు అడ్డుకోవాలని గని శెట్టి పిలుపునిచ్చారు. కేటాయిస్తున్న నిధులు కూడా 2019- 20 లో 71 వేల కోట్లు కేటాయించగా 2024 కి వచ్చేసరికి పెంచకపోగా రూ 68వేల కోట్లకు తగ్గించారు. ఉపాధి హామీ కార్మికులు ఐక్యంగా పోరాడి పథకాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షకీలా బేగం, అని మునిసా, భారతి, సోమలమ్మ, లక్ష్మి, ఆలీ, మదీనా, రమణి మునిసా తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ధర తగ్గించాలని నిరసన

**విశాఖపట్నం:** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు, పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని విశాఖ సిపిఐ నేతలు డిమాండ్ చేశారు. నగరంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. కేంద్రం దేశ ప్రజలపై బాదుడు కార్యక్రమం ప్రారంభించిందన్నారు. ఎప్పుడు లేని విధంగా ఒకేసారి 50 గ్యాస్ ధర పెంచిందన్నారు. మరో వైపు ? పెట్రోల్, డీజిల్ ధరలు లీటర్ పై 2 రూపాయలు పెంచి ప్రజలపై భారం వేసిందన్నారు. ఇప్పటికే పెరిగిన విద్యుత్ ఛార్జీలు కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మళ్లీ గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వలన నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజల పై మరింత భారాలు పడనున్నాయన్నారు. వెంటనే పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని లేకపోతే ప్రభుత్వాలకు తగిన బుద్ధి ప్రజలు చెబుతారని హెచ్చరించారు.

తెలంగాణ లెజెండ్

సంపాదకీయం


బుధవారం, ఏప్రిల్ 9, 2025

## ఆదివాసీలపై దమనకాండ...

దేశవ్యాప్తంగా కోట్లాది మంద గిరిజనులను ప్రభావితం చేస్తున్న అటవీ హక్కుల చట్టం 2006కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌పై 2025 ఏప్రిల్ -2 న సుప్రీం కోర్టులో మరలా విచారణకు వచ్చింది. పిటిషన్‌దారులు చట్టం రాజ్యాంగ చట్టబద్ధతను ప్రశ్నించారు. భారత దేశంలోని అటవీ ప్రాంతంలో లేదా దాని సమీపంలో అనేక షెడ్యూల్డ్ తెగలతో సహా 25 కోట్ల మంది నివసిస్తున్నారు. వీరిలో 10 కోట్ల పైగా ఆదివాసీ గిరిజనులున్నారు. ప్రాచీన కాలంనుండి దేశంలోని గిరిజన వర్గాలు అడవులతో పెనవేసుకుని జీవిస్తున్నారు. వారి జీవన విధానం, ఉనికి అడవిపై ఆధారపడి ఉంది. అడవిపై గిరిజనుల హక్కులను వలస పాలకుల నుంచి నేటి దేశపాలకుల వరకు నిరాకరిస్తూనే ఉన్నారు. భారతీయ అటవీ చట్టం 1927 , వైల్డ్ లైఫ్ (ప్రొటెక్షన్ ) యాక్ట్ 1972 ఏ ప్రాంతాన్నైనా రక్షిత అడవిగా లేదా గ్రామ అడవిగా ప్రకటించటానికి ప్రభుత్వానికి అధికారం ఇస్తుంది. ఈ అధికారంతో జాతీయ ఉద్యానవనం, వన్యప్రాణుల అభయారణ్యం, టైగర్ రిజర్వు ఫారెస్టు ప్రాంతాలుగా ప్రకటించి గిరిజనులను ఆ ప్రాంతాలనుంచి తొలగించే చర్యలను పాలక ప్రభుత్వాల పూనుకుంటున్నాయి. పై పరిస్థితుల కారణంగా లక్షలాది మంది గిరిజనులు తమ సొంత భూమిలో, ఇళ్లలో ఆక్రమణదారులుగా ముద్రపడి వేధింపులు, బహిష్కరణలు మొదలైన వాటికి గురౌతున్నారు. తరతరాలుగా అడవిపై ఉన్న తమ హక్కును కాలరాస్తున్న వలస పాలకులకు, వారి అడుగుజాడల్లో నడుస్తున్న దేశీయ పాలకులకు వ్యతిరేకం సుదీర్ఘకాలంగా చేసిన పోరాటాలు చేసిన ఫలితమే అటవీ హక్కుల చట్టం. ఈ చట్టాన్ని యుపిఎ ప్రభుత్వం 18- డిసెంబర్, 2006న పార్లమెంట్‌లో ఆమోదం పొందింది. 2007 డిసెంబర్, -31న ఈ చట్టం అమల్లోకి వచ్చింది. ఈ చట్టాన్ని గిరిజన హక్కుల చట్టం, గిరిజన భూమి చట్టం అని కూడ పిలుస్తారు.

1 జనవరి, -2008న ఈ చట్టం విధానపరమైన అంశాలను భర్తీ చేయటానికి గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ రూపొందించిన నోటిఫికేషన్ వెలువడింది. ఈ చట్టం ద్వారా అర్హత కలిగిన గిరిజనులకు 13 హక్కులు కల్పిస్తున్నట్లు చెప్పటం జరిగింది. వీటిల్లో భూమి, అటవీ ఉత్పత్తులు, అడవుల నిర్వహణ మొదలగు అంశాలు ఉన్నాయి. చట్టయోగ్యమైన ప్రతి గిరిజన కుటుంబానికి 10 ఎకరాల అటవీ భూమికి చట్టబద్ధ హక్కులు ఇస్తారు. అటవీ భూమిసాగు చేస్తున్నట్లు గిరిజనులే నిరూపించుకోవాలి.చాలా మంది అమాయక గిరిజనులకు అలా నిరూపించుకునే ఆధారాలు ఉండవు. ఫలితంగా చాలా గిరిజన కుటుంబాలు భూమికి దూరమవుతాయి. చట్టంలో గిరిజనేతరులకు కూడా భూమిని పొందే అవకాశాలు కల్పించారు. ఫలితంగా గిరిజనులకు చెందాల్సిన భూములు గిరిజనేతురుల పరమవుతాయి. అటవీ హక్కు చట్టం అమల్లోకి వచ్చినప్పుడు అటవీ పరిరక్షకులుగా చెప్పుకునేవారు, రిటైర్డ్ అటవీ శాఖ అధికారులు, అటవీ అధికారులు, కొన్ని స్వచ్ఛంద సంస్థలు హైకోర్టు, సుప్రీం కోర్టులో అనేక పిటిషన్లు దాఖలు చేశారు. 2008 మార్చిలో వైల్డ్ లైఫ్ ఫస్ట్, నేచర్ కన్జర్వేషన్ సొసైటీ, టైగర్ రీసెర్స్ అండ్ కన్జర్వేషన్ ట్రస్, ఇతరులు దాఖలు చేసిన పిటిషన్లు కూడా ఉన్నాయి. పిటిషనర్లు చట్టం రాజ్యాంగబద్ధతను సవాల్ చేశారు. 2015 జనవరిలో ఈ కేసులను వైల్డ్ లైఫ్ ఫస్ట్, ఇతరులు వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, ఇతరులు కలిసి విచారణ కోసం సుప్రీం కోర్టుకు బదిలీచేశారు. 2016లో అటవీ హక్కుల చట్టం కింద ఇప్పటివరకు భూ హక్కుల తిరస్కారానికి గురైన కుటుంబాలను, ఆ భూములనుంచి ఖాళీ చేయించటానికి ఎందుకు చర్యలు తీసుకోలేదని చట్ట వ్యతిరేకులు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. దీనిపై సుప్రీంకోర్టు అన్ని రాష్ట్రాలను ఆదేశిస్తూ 13 ఫిబ్రవరి -2019న మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. భూహక్కుల తిరస్కరణకు గురైనవారిని తొలగించటానికి తీసుకున్నచర్యల గురించి కోర్టుకు తెలియచేయాలని ఆదేశించింది. సుప్రీం కోర్టు ఆదేశం ప్రకారం సాగు చేసుకుంటున్న 17 లక్షల గిరిజన కుటుంబాలు భూముల నుంచి తొలగించబడతారు. సుప్రీం కోర్టు నిర్ణయంపై గిరిజనుల్లో తీవ్రవ్యతిరేకత ఏర్పడింది. దేశవ్యాప్తంగా పెద్దఎత్తున గిరిజనులు ఆందోళనలు చేశారు. మోడీ ప్రభుత్వంపై తమ వ్యతిరేకతను వ్యక్తం చేశా రు. ఫలితంగా గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ స్పందించటంతో సుప్రీం కోర్టు 28- ఫిబ్రవరి 2019న తన తొలగింపు ఉత్తర్వులపై స్టే విధించింది. అటవీ హక్కుల చట్టాన్ని గిరిజనుల పోరాటాన్ని పక్కదారి పట్టించడానకే యుపిఎ ప్రభుత్వం చేసిందే గాని దాన్ని సక్రమంగా అమలు జరపాలన ఉద్దేశం లేకపోగా దాన్ని నీరుకార్చే విధంగా వ్యవహరించింది. మాజీ అటవీ అధికారులు, అటవీ శాఖ, కొన్ని స్వచ్ఛంద సంస్థలు చట్టానికి వ్యతిరేకంగా పిటిషన్లు వేయటం అందులో భాగమే. కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా అటవీశాఖ చట్టానికి వ్యతిరేకంగా కోర్టుకు ఎలా వ్యతిరేక పిటిషన్ వేస్తారు. చట్టం వల్ల అడవులు నాశనమై, పర్యావరణం దెబ్బతింటుందని గగ్గోలు పెట్టే స్వచ్ఛంద సంస్థలు, కొందరు వ్యక్తులు అటవీ విధ్వంసానికి, పర్యావరణ కాలుష్యానికి బహుళజాతి సంస్థలు, బడా పారిశ్రామికవేత్తలే కారణమన్న వాస్తవాన్ని మరుగుపరుస్తూ వాటి దోపిడీకి మద్దతు పలుకుతున్నారు.

# పోరాట యోధుడు నర్రా రాఘవరెడ్డి...



ఆయన కష్ట జీవుల రాజ్య స్థాపనకు అహర్నిశలు పోరాడిన ఒక రాజీలేని పోరాట యోధుడు. అలుపెరుగని కమ్యూనిస్టు ధీరుడు. కమ్యూనిస్టు ప్రమాణాలను ప్రాణంగా భావించిన ఆదర్శమూర్తి. ప్రజా ఉద్యమాలే ఊపిరిగా జీవించిన ప్రజల మనిషి. అణగారిన వర్గాల పక్షపాతిగా, కష్ట జీవుల రాజ్య స్థాపనకు అహర్నిశలు పోరాడిన నేత. ఆరు సార్లు చట్టసభకు ఎన్నికైన మచ్చలేని ప్రజాప్రతినిధి. కమ్యూనిస్టుగా రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్న ఆ ఆదర్శ నేతనే నర్రా రాఘవరెడ్డి. నర్రా రాఘవ రెడ్డి ప్రజా జీవితం అత్యంత పారదర్శకం. ఆయన అతి సాధారణ జీవితం రాజకీయ నేతలకు ఆదర్శం. నర్రా రాఘవరెడ్డి ఆదర్శ కమ్యూ నిస్టు, కడు బీదరికంలో పుట్టి, అంతంత మాత్రం చదువుతో జీవ నం కోసం వలసవెళ్లి మిల్లు కార్మికునిగా జీవితం ఆరంభించిన రాఘవరెడ్డి, కమ్యూనిస్టు పార్టీ సభ్యునిగా, కార్యకర్తగా, నేతగా ఎదిగారు. నిరంతరం ప్రజల మధ్య మసలుతూ, వారి సమస్యలను ఆకళింపు చేసుకొని, ఆ అధికారులు పాలకుల వద్దకు నిర్భయంగా తీసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తుండే చిత్తశుద్ధి కలిగిన రాజకీయ నాయకుడు. సిపిఎం శాసనసభా పక్ష నేతగా పనిచేసిన నర్రా రాఘవరెడ్డి నాల్గవ తరగతి వరకు మాత్రమే విద్యా భ్యాసం చేసినా, బాల్యం నుండే విప్లవ భావజాలాన్ని ఒంటబట్టించు కున్నారు. 1945 ప్రాంతంలో మజ్దూర్ యూనియన్ కమ్యూ నిస్టులో చేరిన నర్రా ఇల్లు విడిచి ముంబయికి వెళ్లి అక్కడ కూలీగా పనిచేస్తు కార్మిక హక్కుల కోసం పోరాడి కార్మిక నేతగా గుర్తింపు సాధించారు.

తల్లి మరణంతో తిరిగి ఏనిమిదేళ్లకు స్వగ్రామానికి చేరుకున్న నర్రా 1950లో సిపిఐ పార్టీ సభ్యుడిగా చేరారు. కళాకారుడిగా, జానపద సంభాషణలు, చతురోక్తులు, సామెతలు, పిట్టకథలతో అనర్గళంగా మాట్లాడే నర్రా మాటలకు గ్రామీణులు ఆకర్షితులై ఆయనను అనుసరించారు. 1950లో సిపిఐ జిల్లా కార్యాలయ కార్యదర్శిగా పనిచేసిన నర్రా 1959లో వచ్చిన పంచాయతీ ఎన్నికల్లో చిట్యాల మండలం శివనేనిగూడెం గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. 1964 ఎన్నికల్లో తిరిగి సర్పంచ్‌గా గెలిచిన నర్రా మరోసారి జడ్పీలో ఫైనాన్స్ కమిటీ సభ్యుడిగా పనిచేశారు. 1967లో జరిగిన ఎన్నికల్లో తొలిసారిగా నకిరేకల్ శాసన సభ నుండి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేసిన నర్రా రాఘవరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి ఎం.కమలమ్మపై గెలిచి తొలిసారి శాసన సభలో అడుగుపెట్టారు. 1972లో జరిగిన ఎన్నికల్లో నకిరేకల్ స్థానం నుండి పోటీచేసిన నర్రా కాంగ్రెస్ అభ్యర్థి ఎం.కమలమ్మ చేతిలో ఓటమి పాలయి, 1978, 1983, 1985, 1989, 1994 ఎన్నికల్లో వరుసగా ఐదు సార్లు నకిరేకల్ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. నర్రా రాఘవరెడ్డి 1924 సంవత్స రంలో చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన నర్రా కమలమ్మ - రాంరెడ్డిలకు దంపతు లకు జన్మించారు. చిరు ప్రాయం లోనే తల్లి కమలమ్మ మరణించడం, తండ్రి పెంపకానికి దూరమై, పెద నాయన నర్రా వెంకటరామిరెడ్డి వద్ద పెరగడం, వెంకట రామిరెడ్డి చనిపోయాక మళ్లీ కన్న తండ్రి రాంరెడ్డి దగ్గరే ఉండాల్సి రావడం, పరిస్థితుల ప్రభావం వల్ల బతుకు దెరువునెతుకుంటూ ఊరొదిలి బొంబాయికి వలస వెళ్లారు. బొంబాయిలో అనేక ఇబ్బందులు ఎదుర్కొని, బట్టల మిల్లులో కార్మికుడుగా చేరారు. కార్మికులకు కనీస హక్కులేని కాలమది. కంపెనీ యాజమాన్యం కార్మికుల కష్టాలు ఆలకించని పరిస్థితులుండేవి. కార్మికుల బాధలు తీర్చడానికి కమ్యూనిస్టు పార్టీకి అనుబంధంగా 'లాల్‌బావుటా' బలమైన కార్మిక సంఘంగా పనిచేసేది. అందులో సభ్యుడుగా చేరిన నర్రా చురుకైన పాత్ర పోషించారు. కంపెనీలు మూతపడడం... 8 ఏళ్ల తర్వాత నర్రా తిరిగి సొంత ఊరొచ్చారు. బొంబాయిలో లాల్‌బావుటాలో పనిచేస్తున్న రోజుల్లోనే కమ్యూనిస్టు సిద్ధాంత పరిజ్ఞానాన్ని జీర్ణించుకున్న నర్రా జిల్లాకు వచ్చాక కమ్యూనిస్టు ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. 1949లో వట్టిమర్తి గ్రామంలో యువజన సంఘం స్థాపించి అధ్యక్షులుగా పనిచేశారు. కమ్యూనిస్టు పార్టీ కొరియర్‌గా పనిచేశారు. 1950లో కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం పొంది గ్రామ శాఖ కార్యదర్శిగా పనిచేశారు. ఆ తర్వాత తాలూకా కమిటీ సభ్యునిగా ఎన్నికై ప్రజల, కార్యకర్తలతో సత్సంబంధాలు ఏర్పరుచుకున్నారు. జిల్లాకు వచ్చాక గ్రామాల్లో క్షేత్ర స్థాయి కార్యకర్తగా పనిచేశారు. క్రమశిక్షణ, పట్టుదల, కార్యదక్షత కలిగిన నర్రా సిపిఎంలో అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించారు. సర్పంచ్ మొదలుకుని శాసన సభసభ్యుని వరకు అనేక పర్యాయాలు గెలుపొంది ప్రజల వాణిని చట్ట సభల్లో వినిపించారు. ప్రజా ఉద్యమ నిర్మాతగా, ప్రజా ప్రతినిధిగా,పాలక వర్గాలకు జంకు పుట్టించారు. శాసనాల రూపకల్పన, వాటి అమలులో జరుగుతోన్న తప్పిదాలను ఎత్తిచూపుతూ ప్రభుత్వ ప్రతినిధులు, అధికారు లకు దిశా దశ నిర్దేశించిన సందర్భాలనేకం ఉన్నాయి. నర్రా రాఘవరెడ్డి యాభై ఏళ్ల ప్రజా జీవితంలో ప్రజలకు బహుముఖ సేవల్ని అందించారు. 1950 నుంచి సిపిఐ పార్టీ సభ్యునిగా కార్యకర్తగా, కళాకారుడుగా సుపరిచితుడే. అంతరంగిక సమస్యలతో పాటు సైద్ధాంతిక విభేదాలతో కమ్యూనిస్టు పార్టీ చీలిన తర్వాత సిపిఎం విధానాలను ముందుకు తీసుకు పోవాలని నర్రా పార్టీలో క్రియా శీలకంగా పనిచేశారు. మళ్లీ 1968లో మొదలైన ఉగ్రవాద చీలికను సైతం ఎదుర్కోవడంలో నర్రా ఎంతో కృషి చేశారు. ఉగ్రవాదం వైపు వెళ్లిన కార్యకర్తల్ని మళ్లీ పార్టీలోకి చేర్చుకునేందుకు ప్రయత్నించారు. ఈ ప్రభావంతోనే 1972లో పార్టీ ఓటమి పాలైనా నిరాశకు గురికాలేదు. 1973లో బీబీనగర్-నడికుడి రైలు మార్గం విస్తరణకు కృషి చేశారు. ఎమర్జెన్సీ తర్వాత ఎమ్మెల్యేగా 1977లో గెలుపొందిన నర్రా శాసన సభలో ప్రజల, పార్టీ వాణిని వినిపించారు. సిపిఎం శాసన సభా పక్ష నేతగా, ఉప నేతగా పలు పర్యాయాలు పనిచేశారు. టిడిపి, కాంగ్రెస్ ప్రభుత్వాల పనితీరుపై అనేక విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్ర అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రాజెక్టుల, పథకాల రూపకల్పనలో ప్రభుత్వానికి నర్రా పలు సలహాలు, సూచనలు చేసి ప్రజా సంక్షేమానికి పాటుబడ్డారు. పార్టీ నిర్మాణంలో కృషి చేస్తునే శ్రీశైలం ఎడమగట్టు కాల్వ సాధన కోసం అనేక పోరాటాలు చేశారు. ప్రజా ప్రతినిధిగా పార్టీ నాయకునిగా పనిచేయడంతో పాటు ప్రజా సంఘాల నిర్మాణానికి పాటు పట్టారు. గీత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా నర్రా ఎన్నికై ఎక్సైజ్ విధానానికి, కాంట్రాక్టు పద్ధతికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేసి గుర్తింపు తెచ్చారు. గ్రామ సేవకుల సంఘాన్ని జిల్లాలో ఏర్పాటు చేసి రాష్ట్ర ఉద్యమంగా తీర్చిదిద్దడంలో నర్రా పాత్ర ఎంతో ఉంది. చేనేత కార్మికులసమస్యలపై కూడా అనేక పోరాటాలు సాగాయి. వాటికి నర్రా నాయకత్వం వహించి సంఘాన్ని గుర్తింపులోకి తీసుకొచ్చేందుకు కృషి చేశారు. పార్టీ జిల్లా, నకిరేకల్ కార్యాలయాల నిర్మాణానికి కృషి చేశారు. గొల్లసుద్దుల - పిట్టల దొర ఇలా అనేక కళారూపాలు ప్రదర్శించి ప్రజల ఆదరణ పొందారు. సులభతరమైన సామెతలు- పొడుపు కథలు చెప్పి ప్రజల్ని అలరింప జేసేవారు. అనారోగ్యంతో బాధపడుతూ, చికిత్స పొందుతూ ఏప్రిల్ 9, 2015 న మృతి చెందారు.

## మేటి గాయకులు ఏఎం రాజా...



ఏ.ఎం.రాజా పేరు ఈ తరానికి అంతగా తెలియక పోవచ్చు. ఒకనాడు దక్షిణ భారత సినీ నేపథ్య గాయకుడుగా, అలనాటి కథానాయకులకు అందరికి తన మధురమైన గొంతును అందించారు. కేవలం పాటలతో సినిమాల విజయవంతానికి చేయూత అందించారు. హిందీలో మొట్ట మొదట ప్లేబాక్ పాడిన దక్షిణ దేశ గాయకుడైన ఘనత ఎ.ఎం. రాజాదే. బహుత్ దిన్ హుయె (1952)లో పాడారు. తమిళ, తెలుగు సినిమా రంగాలలో విశిష్టమైన నేపథ్య గాయకులు, సంగీత దర్శకులు, నటుడు, ఏ.యం.రాజా 1950వ దశకంలో తమిళ, తెలుగు సినిమా రంగాలలో విశిష్టమైన నేపథ్య గాయకులు, సంగీత దర్శకులు, నటులు. రాజా కంఠస్వరం ప్రత్యేకమైనది. ఎక్కడ వినబడినా గుర్తించడం కష్టం కాదు. కాని అనుకరించడం మాత్రం సులభం కాదు.

రాజా గళంలో ఒక వినూత్నమయిన సౌకుమార్యం, మార్దవం, మాధు ర్యం ఉండేది. ఆ ప్రత్యేకత వల్లనే సినిమారంగంలో రాజా మెల్లమెల్ల గా పైకెదిగారు. ఆయన సంగీత దర్శకత్వంలో ప్రాధాన్యత మెలడీకే ఇచ్చే వారు. రాసిలో తక్కువైనా వాసిలో ఏమాత్రమూ తక్కువ కానివి రాజా పాటలు. ఏ. ఎం. రాజాగా సుప్రసిద్ధులైన ఏమల మన్మథరాజు రాజా 1929 సంవత్సరం జూలై 1వ తేదీన చిత్తూరు జిల్లాలోని రామచంద్ర పురంలో మన్మథరాజు - లక్ష్మమ్మ దంపతులకు పుట్టారు. పచ్చయప్ప కళాశాల నుండి 1951లో బీ. ఏ. పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. కళాశాలలో చదివేటప్పుడే ఎన్నో పాటల పోటీలలో పాల్గొని బహుమతులను పొందారు. మాస్టర్ నటరాజన్ వద్ద సంగీతాభ్యాసం పొందారు. రాజా స్వంతగా రాసి స్వరపరచిన రెండు పాటలను హెచ్.ఎం.వీ రికార్డు చేశారు. ఈ పాటలు ఆకాశవాణి 1951లో తరచూ ప్రసారం చేసేది. ఆయన పాడిన మొదటి రికార్డు 'ఎంత దూర మీ పయనం'. ఈ పాటలను విన్న జెమినీ స్టూడియో అధినేత వాసన్ తాను తమిళంలో నిర్మిస్తున్న సంసారం చిత్రంలో రాజాను పాడమన్నారు.

## అసమాన ప్రతిభాశాలి రాహుల్ సాంకృత్యాయన్



రాహుల్ సాంకృత్యాయన్ (1893 ఏప్రిల్ 9 - 1963 ఏప్రిల్ 14) అసమాన ప్రతిభాశాలి, ఆయన మేధస్సును కొలవడానికి ఏ కొలబద్ద సరి పోదంటే అతిశయోక్తి కాదేమో. కాలాలకు అతీతంగా యావత్ ప్రపంచ చరిత్రలోనే స్వయం కృషితో మహా పండితుడైన వ్యక్తి మరొకరు లేరని మేధావులు భావించడాన్ని బట్టి ఆయన ప్రతిభ తేటతెల్లం అవుతున్నది. ముప్పైకి పైగా భాషలు, వాటి యాసలు నేర్చుకుని అధికారికంగా చదువుకోక పోయినా విశ్వ విద్యాలయాల్లో బోధించే స్థాయికి ఎదగడాన్ని బట్టి ఆయన గొప్పతనం స్పష్టం అవుతున్నది. రాహుల్ సాంకృత్యాయన్ నిరంతర లోకసంచారిగా పేరొంది, 45 సంవత్సరాల పాటు యాత్రలలోనే గడిపారు. లోతైన తాత్విక చింతన కలిగిన సాంకృత్యాయన్ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించి బౌద్ధ భిక్షువుగా మారి అనంతరం మార్క్సిస్ట్ సోషలిస్టుగా పరివర్తన చెందారు. సాంకృత్యాయన్ భారత జాతీయోద్యమంలో కూడా కృషి చేశారు. జాతీయోద్యమానికి అనుకూలంగా, బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రచనలు, ప్రసంగాలు చేసినందుకు 3సంవత్సరాల కారాగార శిక్షను అనుభవించారు. 1940వ దశకం ప్రారంభంలో ఆయన పూర్తిగా భౌతికవాద భావాలను స్వీకరించి, కమ్యూనిస్ట్ పార్టీలో సభ్యునిగా చేరి, జీవితాంతం కమ్యూనిస్ట్‌గా ఉన్నారు. అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షునిగా ఆయన అనేక రైతు పోరాటాలకు నాయకత్వం వహించారు. పురాతన బౌద్ధ గ్రంథాలను వెలికితీసి, వాటిని అనువాదం చేసి, ప్రపంచానికి తెలియపరచటంలో రాహుల్ అపారమైన కృషిని బౌద్ధులు ఎంతో విలువైనదిగా గుర్తించారు. యునై టెడ్ ప్రావిన్సెస్ (యూపీ) రాష్ట్రంలోని అజామ్‌గఢ్ జిల్లాలో 1893 ఏప్రిల్ 9లో సనాతన ధర్మాన్ని పాటించే బ్రాహ్మణ కుటుంబంలో కేదార్‌నాథ్ పాండే జన్మించారు. బౌద్ధాన్ని స్వీకరించాక, తన పేరును రాహుల్ సాంకృత్యాయన్‌గా మార్చుకున్నారు. ప్రాథమిక విద్య ఉర్దూ మాధ్యమంలో చదివారు. తొమ్మిదేళ్లప్పుడే ప్రపంచం ఏమిటో చూడాలని ఇంట్లోంచి పారిపోయాడు సాంకృత్యాయన్. 8వ తరగతితోనే అతని చదువు ఆగిపోయింది.

కాశీ విద్యాపీఠ్‌లో సంస్కృతం నేర్చుకున్నాడు. ఆర్యసమాజంలో చేరి హిందూమత వ్యాప్తికి కొన్నాళ్లు కృషి చేశాడు. ఆయన నిత్యసంచారిగా వేలాది కిలోమీటర్లు కాలినడకన చుట్టివచ్చారు. మూడు బౌద్ధ వేదాలనూ జీర్ణించుకుని త్రిపిటకాచార్య అయ్యారు. టిబెట్, శ్రీలంక, ఇరాన్, చైనా, అప్పటి సోవియట్ రష్యా... ఎక్కడ తిరిగితే అక్కడి భాష నేర్చుకున్నారు. అరబిక్, భోజ్‌పురి, ఫ్రెంచ్, హిందీ, కన్నడం, మైథిలి, నేపాలీ, పాళీ, పర్షియన్, రష్యన్, రాజస్థానీ, సింహాలీస్, తమిళం, ఉర్దూ లాంటి భాషలు అవలీలగా ఆయన నేర్చుకుని పట్టు సాధించారు. పదమూడో శతాబ్దంలో నలంద, విక్రమశిల విశ్వవిద్యాలయాలను భక్తియార్ ఖిల్జీ ధ్వంసం చేసినప్పుడు బౌద్ధ భిక్షువులు పవిత్రమైన గ్రంథాలతో పారి పోయారనీ, ఆ విలువైన సంస్కృత పుస్తకాల్ని టిబెట్‌లోని ఆరామాల్లో భద్రపరిచి వుంచారనీ ప్రచారంలో ఉంది. అయితే, ఆరు వందల ఏళ్లుగా వాటిల్లో ఏముందో చూసినవారు లేరు. సాంకృత్యాయన్ వాటికోసం అన్వేషిస్తూ, దారి కూడా సరిగాలేని కొండల్లో నడుస్తూ, కాశ్మీర్, లడఖ్, కార్గిల్ మీదుగా టిబెట్ వెళ్లారు. అక్కడ పుస్తకాలైతే లభించాయిగానీ అవి సంస్కృతంలో లేవు. అన్నీ భోటి భాషలో ఉన్నాయి. రాహుల్ కంచర గాడిదల మీద వాటిని తరలించు కొచ్చారు. ఆ గ్రంథాలన్నీ పాట్నా మ్యూజియంలో ఉన్నాయిప్పుడు. మరో మూడుసార్లు టిబెట్ వెళ్లి, టిబెటన్ నేర్చుకుని, దాని వ్యాకరణ పుస్తకాలు రాశారు. టిబెటన్-హిందీ నిఘంటువు కూర్చారు. నాటి సోవియట్ యూనియన్‌లోని అనేక రిపబ్లిక్కులలో ఆయన విస్తృతంగా పర్యటించి, సంస్కృతం, పాళీ భాషలో లిఖించబడిన అనేక శాసనాలను, రాతి ఫలకాలనూ కనుగొన్నారు. భారతదేశంలోనూ, నేపాల్, హిమాలయ సానువులలోనూ, టిబెట్ లోనే కాకుండా ఆయన మంగోలియా, ఆఫ్ఘనిస్తాన్ ఆదిగా అనేక దేశాలలో విస్తృతంగా పర్యటించాడు. తన యాత్రలో భాగంగా అరుదైన కాన్జూర్, టాన్జూర్, గ్రంథాలను కొన్నాడు 130 వర్ణ చిత్రాలు 1600 కు పైగా వ్రాత ప్రతులు సేకరించారు. యాత్రికుడు యుఁవాన్ త్స్యాంగ్ తర్వాత ఇంత భారీగా సేకరించిన వారెవరు లేరని చరిత్ర కారుల అంచనా. 70 సంవత్సరాల వయస్సులో మరణించే సమయానికి, ఆయన దాదాపు 140 పుస్తకాలు రాశారు. జీవితంలో మొత్తం జ్ఞాపకశక్తిని కోల్పోయారు. వందలాది పుస్తకాలు కూడా కంఠోపాఠంగా కలిగిన మహా జ్ఞాని, విజ్ఞాన ఖని చివరి రోజుల్లో తన పేరేమిటో తనే చెప్పుకోలేని మతిమరుపు లోకి జారిపోయారు. 1963 ఏప్రిల్ 14లో శ్రీలంకలో ఆచార్యుడుగా పనిచేస్తూ, ఆయన అంతిమ శ్వాస విడిచారు. ఆయన స్మృతి చిహ్నం డార్జిలింగ్ నగరంలో బౌద్ధమత పద్ధతిలో నిర్మించబడింది. 1958లో సాహిత్య అకాడమీ పురస్కారం, 1963లో పద్మభూషణ్ బిరుదులు ఆయనకు లభించాయి.

# అలుపెరుగని కమ్యూనిస్టు యోధుడు

నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, ఏళ్ళతరబడి ఉద్యమాల్లో, అజ్ఞాత వాసంలో గడిపిన అలుపెరుగని కమ్యునిస్టు నిస్వార్థ పోరాట యోధుడు చండ్ర రాజేశ్వరరావు. కమ్యూనిస్టు పార్టీకి ఆరున్నర దశాబ్దాల పాటు వివిధ హోదాల్లో సేవలందించిన నిబద్ధత కలిగిన మహా నేత రాజేశ్వరరావు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)కి 28 సంవత్సరాల సుదీర్ఘ కాలం నేతృత్వం వహించిన రాజేశ్వరరావు జీవితం సైద్ధాంతిక నిబద్ధతకు, నిజాయితీకీ నిలువుటద్దం. చండ్ర రాజేశ్వరరావు భారత కమ్యూనిస్టు పార్టీ తొలితరం అగ్రనాయకుల్లో ఒకరు. పేరుకు తగినట్టుగానే ప్రత్యర్థులపై చండ్ర ప్రచండత్వం ప్రదర్శించేవారు. తెలంగాణ సాయుధ పోరాటయోధులతో మమేకమైన కమ్యూనిస్టు ఆయన. ఎంతటి వారితోనైనా తన అభిప్రాయాలను నిక్కచ్చిగా వెల్లడించేవారు. నెహ్రూ, ఇందిరాగాంధీలు తీసుకున్న నిర్ణయాల్లో ప్రజోపయోకరాలను సమర్థించినా, నిరంకుశ చర్యలను వ్యతిరేకించిన నిష్పక్షపాతి ఆయన. పీడిత, తాడిత జనోద్ధరణ కోసం ఎంతో ఉజ్వలమైన భవిష్యత్‌ను వదులు కుని కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించిన ఆయన పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు. పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య, తరిమెల నాగిరెడ్డి, నీలం రాజశేఖరరెడ్డి, తదితర పార్టీ అగ్రనాయకులతో కలిసి,దశాబ్దాల పాటు రాష్ట్రంలోనే కాక, దేశంలోని పలు ప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేశారు. కృష్ణా జిల్లా చల్లపల్లి మండలంలోని మంగళాపురం గ్రామంలో 1914 జూన్ ఆరవ తేదీన పెద్ద భూస్వాముల కుటుంబంలో జన్మించిన రాజేశ్వరరావు కమ్యూనిస్టు పార్టీలో చేరిన తరువాత ఆ భూస్వాములకు వ్యతిరేకంగా, భూమి లేని నిరుపేదల తరఫున దశాబ్దాలపాటు పోరాటం జరిపారు. రాజేశ్వరరావు ప్రాథమిక విద్యాభ్యాసం మంగళాపురంలో, సెకండరీ విద్య చల్లపల్లిలోనూ సాగింది. బందరు హిందూ స్కూలులో ఎస్సెస్సెల్సీ పూర్తిచేశారు. విద్యార్థి దశలోనే రాజేశ్వరరావు క్రీడాకారునిగా, పేదల పాలిట ఆత్మీయునిగా పేరొందారు. మహాత్మా గాంధీ పిలుపుపై సాగిన ఉప్పు సత్యాగ్రహంలో వలంటీర్‌గా పని చేశారు. యుక్తవయసులోనే విప్లవ భావాల పట్ల ఆకర్షితులయ్యారు. మహాత్మాగాంధీ ఉద్యమాల్లో పనిచేస్తున్నా, విప్లవ కిశోరాలైన భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్ వంటివారి పట్ల ఆరాధనా భావాన్ని పెంచుకున్నారు. బెనారస్ హిందూ యూనివర్శిటీలో చదువుకుంటున్న రోజుల్లోనే ఆయన హిందూ, ముస్లిం ఐక్యత కోసం ఎంతోకృషి చేశారు. కమ్యూనిస్టు నాయకులను ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం మీరట్ కుట్ర కేసులో ఇరికించి జైళ్ళలో పెట్టినప్పుడు వారు విడుదల చేసిన ప్రకటన రాజేశ్వరావును ఉత్తేజపర్చింది. వామపక్ష భావాలున్న విద్యార్థులందరినీ ఐక్యపర్చి సాటి విద్యార్థులతో కలిసి ఒక స్టడీ సర్కిల్‌ని ఏర్పాటు చేశారు. తరువాత అది 'యంగ్ కమ్యూనిస్టు లీగ్'గా అవతరించింది. బెనారస్ హిందూ యూనివర్శిటీలో చదువుకునే రోజుల్లోనే మతవాద, మితవాద వర్గాలను ధైర్యంగా ఎదుర్కొన్న ధీశాలి రాజేశ్వరరావు. తరచుగా ఘర్షణలకు దిగడం, కమ్యూనిస్టు వర్గానికి నాయకత్వం వహించడంతో బిఎస్సీ పూర్తి కాకముందే ఆయన యూనివర్శిటీ నుంచి టీసీ తీసుకుని బయటికి వచ్చారు. బెనారస్‌లో ఉండగానే ఆయన లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలకు హాజరయ్యారు. జవహర్‌లాల్ నెహ్రూ సోవియట్ రష్యా సందర్శించి వచ్చిన తరువాత సోషలిజం, స్వాతంత్ర్య పోరాటంలో కార్మిక, కర్షక పాత్ర, వర్గ సంఘాలు, వర్గ పోరాటాల పేరిట రాసిన వ్యాసాలు రాజేశ్వరరావును విశేషంగా ఆకర్షించాయి.అదే సందర్భంలో ఆయన మహాత్మా గాంధీని కలిసిన విద్యార్థి బృందంలో ఉన్నారు. తరువాత ఆయన విశాఖలో మెడిసిన్‌లో చేరినా, ఆయన కమ్యూనిస్టు భావాల ప్రచారానికి నిడమర్తి ఉమారాజేశ్వరరావు ప్రభృతులతో కలిసి స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేశారు. కమ్యూనిస్టు భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేశారు. ఉద్యమంలో చురుకుగా పాల్గొనడం వల్ల ఆయన చదువు బెనారస్‌లోనూ, విశాఖలోనూ సవ్యంగా సాగలేదు. తండ్రి అభిమతానికి వ్యతిరేకంగా ఆయన సావిత్రమ్మతో వివాహాన్ని అతి నిరాడంబరంగా దండల మార్పుతో చేసుకున్నారు. వారి వివాహానికి ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు మద్దూరి అన్నపూర్ణయ్య పెళ్ళిపెద్దగా వ్యవహించారు. సావిత్రమ్మ కూడా భర్త మార్గంలోనే కమ్యూనిస్టు ఉద్యమం ప్రచారం కోసం జీవితాంతం కృషిచేశారు. వివాహానికి గుర్తుగా మెడలో వేసుకున్న గొలుసు రాయిని తీయించి ఎర్ర నక్షత్రాన్ని వేసుకోవడం ఆమె నిబద్ధతకు నిదర్శనం.

పార్టీ నిర్ణయం మేరకు పూర్తి కాల కార్యకర్తగా పనిచేయడం కోసం ఆమె శాంతినికేతన్‌లో చదువు కోవాలనే ఆకాంక్షను బలవంతంగా అణగ దొక్కుకున్నారు. కృష్ణా జిల్లాలో కమ్యూనిస్టుపార్టీ విస్తరణకు రాజేశ్వరరావు దంపతులు విశేషంగా కృషిచేశారు. కార్మిక, కర్షక సంఘాలను ఏర్పాటు చేసి, మంగళాపురం కూలీల పోరాటానికి, చల్లపల్లి జమిందారు అక్రమాలపై ఉద్యమానికి నేతృత్వం వహించారు. కృష్ణాజిల్లా తిరువూరు తాలూకాలో నైజాం సరిహద్దున ఉన్న తునికిపాడుకు వచ్చిన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి ప్రభృతులు నైజాంలో పరిస్థితి గురించి వివరించారు. ఆ క్రమంలోనే రాజేశ్వరరావుకు.. ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి, రామచంద్రారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, చిర్రావూరి లక్ష్మీనరసయ్య ప్రభృతులు కూడా రావడంతో వారందరితో రాజేశ్వరరావుకు పరిచయాలు ఏర్పడ్డాయి. క్రమంగా తెలంగాణాలో అనేకసార్లు పర్యటించి తెలంగాణలో పార్టీ నిర్మాణానికీ, భువనగిరి ఆంధ్ర మహాసభ నిర్వహణకు తోడ్పడ్డారు. తెలంగాణా కమ్యూనిస్టు ఉద్యమ అగ్రనాయకులను సమన్వయ పర్చడంలో,సాయుధ పోరాటంలో కీలకపాత్ర వహించారు.భారత విప్లవోద్యమం గురించి స్టాలిన్‌తో చర్చించేందుకు అజయ్ ఘోష్, ఎస్ఏ డాంగే, బసవ పున్నయ్యలతో పాటు రాజేశ్వరరావు మాస్కో వెళ్ళారు. రాజేశ్వరరావు ఎంత పెద్ద నాయకుడైనా ఏమాత్రం అభిజాత్యాన్ని ప్రదర్శించకుండా, నిరంతరం ఏదో తెలుసు కోవాలనే తపనతో ఉండేవారు.

# దేశ వ్యాప్త కులగణన అత్యవసరం...

**పాట్నా :** అణగారిన వర్గాల సాధికారత, అభ్యున్నతే తమ పార్టీ ముందున్న తక్షణ కర్తవ్యం అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తెలిపారు. సోమవారం బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన ఓ సదస్సులో ఆయన ప్రసంగించారు. బీహార్‌లో తప్పిదాలతో తమ పార్టీ చాలా వరకూ గుణపాఠాలు నేర్చుకుందన్నారు. సామాజిక , వర్గ ఆర్థిక విషయాల పరంగా బీహార్‌కు ప్రత్యేకత ఉంది. అణగారిన వర్గాలకు అక్కడ సర్వతోముఖాభివృద్ధి ద్వారా న్యాయం చేయడంలో విఫలం అయ్యామని , లోపం ఎక్కడ జరిగిందనేది బేరీజు వేసుకుంటామని లోక్‌సభలో విపక్ష నేత అయిన రాహుల్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు నెలల ముందు ఇక్కడి పరిస్థితి నేపథ్యంలో రాహుల్ స్పందించారు. బీహార్‌లో ఆర్జేడీ, వామపక్షాల కూటమిగా కాంగ్రెస్ ఈ ఎన్నికలలో బలీయ అధికార పక్షం ఎన్‌డిఎతో తలపడనుంది. సంవిధాన్ సురక్షా సమ్మేళన్ పేరిట రాజ్యాంగ పరిరక్షణ ఇతివృత్తంతో ఇక్కడ సదస్సు జరిగింది.


దేశంలో ప్రధాని మోడీ నాయకత్వపు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పాలనకు శ్రీకారం చుట్టిందని రాహుల్ విమర్శించారు. మొత్తం జనాభాలో కేవలం అయిదు శాతం ప్రాతినిధ్యం వహించే పట్టుమని 10 నుంచి 15 మంది మొత్తం కార్పొరేట్ వ్యవస్థను శాసిస్తున్నారని రాహుల్ స్పందించారు. బీహార్‌లో తాము సరైన విధంగా వ్యవహరించలేదని అంగీకరించే వ్యక్తులలో తాను మొదటివాడిని అని , ఇక్కడ తమ వ్యవహార శైలి ఉండాల్సిన రీతిలో లేదన్నారు. అయితే పొరపాట్లను చక్కదిద్దుకుని ముందుకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. తమ పార్టీ, మిత్రపక్షాలతో కలిసి ఇక్కడి ఎస్‌సిలు, ఎస్‌టిలు , ఒబిసిల, పూర్తిగా వెనుకబడ్డ వర్గాల , మైనార్టీల మేలుకు పాటుపడాల్సి ఉంటుందన్నారు.

చాలా కాలం వరకూ బీహార్‌లో ప్రాబల్యం చాటుకున్న కాంగ్రెస్ 1990 నాటి మండల్ ఉద్యమంతో పూర్తిగా వెనుకబడింది. ఇతర పార్టీలతో పొత్తులతోనే ఎన్నికలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవనానికి ఇటీవలి కాలంలో తాము చర్యలు చేపట్టామని వివరించారు. అయితే ఇవి గణనీయం అయినవి కాకపోవచ్చు, కానీ కీలకమైనవే. జిల్లా స్థాయి కాంగ్రెస్ కమిటీల పునర్వ్యస్థీకరణ జరిగింది.


# మంట గ్యాస్ రూ.50 పెంచిన చమురు...



న్యూఢిల్లీ: వంటగ్యాస్ సిలెండర్లు,పెట్రోల్, డీజిల్ పై వడ్డింపు మొదలైంది. ప్రభుత్వం సోమవారం ఎల్ పిజి ధరను రూ. 50 పెంచింది. ఉజ్వల వినియోగదారులతో పాటు, సాధారణ ప్రజలకూ కూడా గ్యా స్ సిలెండర్ ధర పెరుగుతుంది. అలాగే, పెట్రోలు, డీజిల్ పై ఎక్సైజ్ డ్యూటీని కేం ద్ర ప్రభుత్వం 2 రూపాయలు పెంచింది. కొత్త ధరలు ఏప్రిల్ 8 నుంచే అమలు లో కి వస్తాయి. ఉజ్వల పథకం లబ్ధి దారుల కు ప్రస్తుతం రూ. 500 గా ఉన్న గ్యాస్ సిలిండర్‌కు ఇక రూ. 550 చెల్లించాలి. అలాగే సాధారణ వినియోగ దారులకు ప్రస్తుతం 803 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్‌కు ఇక 853 రూపాయలు చె ల్లించాలి. హైదరాబాద్, సికింద్రాబాద్‌లో ప్రస్తుతం గ్యాస్ సిలెండర్ కు రూ. 855 రూపాయలు చెల్లిస్తున్న వినియోగదారులుఇక రూ. 905 చెల్లించవలసి ఉం టుంది.కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హ ర్దీప్ పురి ఈ విషయాన్ని ప్రకటించారు.

ఇక ముందు ప్రతి 2,3 వారాలకు ఒక సారి ప్రభుత్వం వంటగ్యాస్ సిలెండర్ ల ధరలను సమీక్షించి తగిన నిర్ణయం ప్రకటిస్తామని మంత్రి తెలిపారు. చమురు మార్కెటింగ్ కంపెనీలు ఏటా 43 వేల కోట్ల రూపాయలు నష్ట పోతున్న కారణంగానే ఎల్ పిజీ ధరలు పెంచవలసి వచ్చినట్లు హర్దీప్ పురి వివరించారు. పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ డ్యూటీని కేంద్రప్రభుత్వం 2 రూపాయలు పెంచింది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ లోని రెవెన్యూ విభాగం ఓ నోటిఫికేషన్ లో ఈ విషయాన్ని ప్రకటించింది. పెట్రోల్ పై ఎక్సైజ్ సుంకాన్ని రూ. 13 కు పెంచారు.అలాగే డీజిల్ పై ఎక్సైజ్ సుంకాన్ని రూ. 10 కి పెంచారు. అయితే ఈ పెంపు వల్ల రీటైల్ ధరల పై ఎలాంటి ప్రభావం పడదని రెవిన్యూ విభాగం నోటిఫికేషన్ లో పేర్కొంది.

# కెనడా పార్లమెంట్‌కు తాళాలు...!



ఒట్టావా: కెనడా పార్లమెంటు భవనాన్ని తాత్కాలికంగా మూసివేసినట్లు అధికారులు తెలిపారు. శనివారం భవనంలోకి గుర్తు తెలియని దుండగుడు ప్రవేశించడంతో ఈ చర్య తీసుకున్నట్లు తెలిపారు. పార్లమెంట్ హిల్‌లోని తూర్పు బ్లాక్‌లోకి ప్రవేశించిన ఓ వ్యక్తి రాత్రంతా లోపలే ఉన్నాడన్నారు. అయితే, అతడి వద్ద ఆయుధాలు ఉన్నాయా లేదా అనే విషయంపై స్పష్టత లేదు. శనివారం రాత్రి ఓ వ్యక్తి పార్లమెంట్ భవనంలోకి చొరబడడం గుర్తించిన అధికారులు అప్రమత్తమయ్యారు. భవనం చుట్టూ పోలీసులను మోహరించారు. తూర్పు బ్లాక్‌లో ఉన్న సిబ్బంది మొత్తం ఒకే గదిలోకి చేరుకొని తాళాలు వేసుకోవాలని సూచించారు.

పార్లమెంటుకు సమీపంలోని రోడ్లని మూసివేస్తున్నామని.. ప్రజలెవరూ అటువైపు రావద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. కాగా, ఆ దుండగుడిని అరెస్ట్ చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ నెల 28న జరగనున్న ముందస్తు ఎన్నికల నేపథ్యంలో కెనడా ప్రధాన మంత్రి మార్క్ కార్నీ మార్చి 23న పార్లమెంటును రద్దు చేశారు. అక్టోబర్ 27న జరగాల్సిన ఎన్నికలను దాదాపు ఆరు నెలలకు ముందుగానే నిర్వహిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్లమెంట్ భవనంలోకి దుండగుడు ప్రవేశించడంపై అధికారులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# సివిల్ వ్యవహారాలను క్రిమినల్ కేసులుగా మారుస్తున్నారు...


న్యూఢిల్లీ : 'ఉత్తర ప్రదేశ్‌లో చట్టబద్ధ పాలన పూర్తిగా స్తంభించింది' అని సుప్రీం కోర్టు సోమవారం విమర్శించింది. సివిల్ కేసుల్లో రాష్ట్ర పోలీసులు దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌లు తమ దృష్టికి వచ్చిన తరువాత కోర్టు ఆ వ్యాఖ్య చేసింది. ఒక సివిల్ వివాదంలో క్రిమినల్ చట్టాన్ని ఎందుకు తీసుకువచ్చారో వివరిస్తూ అఫిడవిట్లు దాఖలు చేయవలసిందిగా యుపి పోలీస్ డైరెక్టర్‌జనరల్ (డిజిపి), గౌతమ్ బుధ్ నగర్ జిల్లా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఒను ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తులు సంజయ్ కుమార్, కెవి విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం ఆదేశించింది. 'ఉత్తర ప్రదేశ్‌లో చట్ట పరిపాలన పూర్తిగా స్తంభించింది. సివిల్ వ్యవహారాన్ని క్రిమినల్ కేసుగా మార్చడం ఆమోదయోగ్యం కాదు' అని సిజెఐ అన్నారు.

సివిల్ వివాదాలు పరిష్కారం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయని ఒక న్యాయవాది అన్నప్పుడు బెంచ్ ఆగ్రహించింది. 'యుపిలో జరుగుతోంది తప్పు. ప్రతి రోజు సివిల్ దావాలను క్రిమినల్ కేసులుగా మారుస్తున్నారు. అది అసంబద్ధం. కేవలం డబ్బు ఇవ్వకపోవడాన్ని ఒక నేరంగా మార్చజాలరు'



అని సిజెఐ అన్నారు. 'ఐఒ (దర్యాప్తు అధికారి)ని సాక్షి బాక్స్‌లోకి రావలసిందని ఆదేశించగలం. ఐఒను సాక్షి బాక్స్‌లో నిల్చుని క్రిమినల్ కేసును వివరించమనండి. మీరు చార్జిషీట్లు దాఖలు చేసే విధం ఇది కాదు' అని సిజెఐ పేర్కొన్నారు. 'ఐఒను గుణపాఠం నేర్చుకోనివ్వండి' అని ఆయన అన్నారు. 'సివిల్ కేసులు ఎక్కువ వ్యవధి తీసుకుంటాయనే కారణంగా మీరు ఒక ఎఫ్ఐఆర్ దాఖలు చేసి క్రిమినల్ చట్టాన్ని అమలులోకి తెస్తారా' అని కూడా బెంచ్ అడిగింది.

# అమెరికాలో నిరసన జ్వాలలు



**వాషింగ్టన్ :** అమెరికాలో ఆ దేశ అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్‌నకు అక్కడి ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదరవుతున్నది. ట్రంప్, ఆయన యంత్రాంగంలో భాగమైన ప్రపంచ సంపన్నుడు, వివాదాస్పద డోజ్‌కు నేతృత్వం వహిస్తున్న టెస్లా అధినేత ఎలన్ మస్క్ విధానాలకు వ్యతిరేకంగా ఆ దేశంలో ఆందోళనలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. తాజాగా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నిరసనకారులు పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించారు. ట్రంప్ యంత్రాంగానికి వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు. నినాదాలతో హోరెత్తించారు. ఈ చర్యలతో వారు తమ ఆగ్రహావేశాలను వెలిబుచ్చారు. తన,మన అనే తేడా లేకుండా ప్రపంచ దేశాలన్నింటిపైనా వరుసగా సుంకాలు పెంచుతూ టారిఫోన్మాదంతో రెచ్చిపోతున్న ట్రంప్ తీరును, డోజ్ పేరిట ఉద్యోగాలను, ఉపాధి అవకాశాలను కుదించివేస్తున్న మస్క్ వైఖరిని నిరసిస్తూ పెద్ద పెట్టన ఈ ఆందోళనల్లో అమెరికన్లు నినదించారు. 'హ్యాండ్స్ ఆఫ్' అనే ఈ నిరసన కార్యక్రమాన్ని మూవ్ ఆన్, ఇన్‌డివిజబుల్, ది ఉమెన్స్ మార్చ్, కార్మిక సంఘాలు, ఎల్‌జీబీటీక్యూప్లస్, న్యాయవాదులు, అనుభవజ్ఞుల సంస్థలు వంటి 150కి పైగా గ్రూపుల సంకీర్ణం నిర్వహించింది. ట్రంప్ మొదటి పదవీకాలంలో ఎదురైన అనుభవాల నేపథ్యంలో అప్రమత్తమై ప్రస్తుతం ఈ ఆందోళనలను జరిపింది. యూఎస్‌లోని అన్ని 50 రాష్ట్రాలతో పాటు యూరప్‌లోని బెర్లిన్, లండన్ వంటి కీలక నగరాల్లోనూ ఆందోళనకారులు నిరసనలు నిర్వహించారు. 'హ్యాండ్స్ ఆఫ్'గా పిలవబడే ఈ ప్రదర్శనలు.. ట్రంప్ శ్వేత సౌధంలోకి అధ్యక్షులుగా మళ్లీ అడుగుపెట్టిన తర్వాత నిరసనకారుల నుంచి ఎదురైన అతిపెద్ద ప్రతిఘటన ఇదే కావటం గమనార్హం.

# దక్షిణ కొరియాలో జూన్ 3న అధ్యక్ష ఎన్నికలు!




**దక్షిణ కొరియా :** దక్షిణ కొరియాలో అధ్యక్ష ఎన్నికలు జూన్ 3న నిర్వహించే అవకాశం ఉందని ఆ దేశ మంత్రి వర్గం సోమవారం ప్రకటించింది. గత వారం స్వల్పకాలిక మార్షల్ లా ప్రకటన కోసం యూన్ సుక్ యోల్‌ను తొలగించిన తర్వాత ఈ ఎన్నికలు జరగనున్నాయి. చట్టం ప్రకారం అవసరం లేకపోయినా మంగళవారం జరిగే సమావేశంలో మంత్రివర్గం ఈ నిర్ణయం తీసుకుంటుందని, ఈ కార్యక్రమానికి సెలవుదినం ఆమోదించాల్సి ఉందని ఒక ప్రభుత్వ అధికారి చెప్పినట్లు తెలుస్తోంది. డిసెంబర్ 3న మార్షల్ లా డిక్రీ జారీ చేయడం, పార్లమెంటరీ కార్యకలాపాలను నిలిపివేయడానికి దళాలను సమీకరించడం ద్వారా తన అధికారిక విధిని ఉల్లంఘించారనే కారణంతో యూన్‌ను రాజ్యాంగ న్యాయస్థానం తొలగించింది. ప్రస్తుత అధ్యక్షుడు మరణిస్తే లేదా పదవి నుండి తొలగించబడితే 60 రోజుల్లోపు కొత్త అధ్యక్ష ఎన్నిక జరగాలని చట్టం కోరుతోంది. మీడియా నివేదికలలో పేర్కొన్న తేదీ తుది కాదని, తాత్కాలిక అధ్యక్షుడు, ప్రధాన మంత్రి హాన్ డక్-సూ ప్రకటించే వరకు అది అధికారికంగా మారదని జాతీయ ఎన్నికల కమిషన్ అధికారి ఒకరు తెలిపారు.

# మెంతుల్లో ఉన్న ఆరోగ్య రహస్యాలివే.....



ప్రతి నలుగురిలో ఒకరు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారు. ఈ రోజుల్లో ఇవి సర్వ సాధారణంగా మారిపోయాయి. ఎక్కడి నుంచి ఎలా మన శరీరంపై ఇవి దాడి చేస్తున్నాయో తెలియదు కానీ షుగర్, అధిక బరువు అనేవి మనలో చాలా మందికి అతిపెద్ద సమస్యగా మారాయి. అయితే, ఇప్పటికే ఈ సమస్యల బారిన పడిన వారు లేదా హెల్తీ లైఫ్ స్టయిల్ మొదలు పెట్టాలనుకునే వారికి మెంతులు ఎంతో ఉపయోగపడతాయి.

మన ఇంటి వంటగదిలో దొరికే మెంతులు ఒక సాధారణ సుగంధ ద్రవ్యం మాత్రమే కాదు – అవి ఆరోగ్యానికి ఒక వరం ఓ వరం. ఈ చిన్న గింజల్లో దాగిన అద్భుత లాభాలు గురించి తెలుసుకుంటే ఆశ్చర్యపోతారు. అవి మీ శరీరాన్ని ఎలా ఫిట్‌గా ఉంచడమే కాకుండా ఎన్నో రకాల పోషకాలను కూడా అందిస్తాయి. మీ రోజును మెంతులతో స్టార్ట్ చేస్తే మీకున్న దీర్ఘకాలిక వ్యాధులపై ఎంతో ప్రభావవంతంగా పనిచేయగలవు. మరి వీటిని ఎలా వాడాలో మీరే చూసేయండి. మెంతులు వంటలకు రుచిని జోడించడమే కాకుండా ఆరోగ్యాన్ని కాపాడడంలో కూడా గొప్పగా పనిచేస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. మెంతుల్లో ఉండే పీచు, ఆల్కలాయిడ్స్, ఇన్సులిన్‌ను ప్రేరేపించే 2-ఆక్సోగ్లుటేట్ అనే పదార్థాలు రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడానికి సహాయపడతాయి. అందుకే మధుమేహం వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నవాళ్లు లేదా టైప్-2 డయాబెటిస్ ఉన్నవాళ్లు ప్రతిరోజూ మెంతులను తమ ఆహారంలో చేర్చుకుంటే షుగర్‌ను నియంత్రించవచ్చని అంటున్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ బృందం చేసిన ఒక పరిశోధనలో కూడా మెంతుల్లోని పోషకాలు ఔషధ గుణాలు డయాబెటిస్‌ను అదుపులో ఉంచడానికి తోడ్పడతాయని తేలింది. మెంతుల్లో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ లాంటివి సమృద్ధిగా ఉంటాయి. జీర్ణ సమస్యల నుంచి చక్కెర స్థాయిల వరకూ, చర్మ సౌందర్యం నుంచి జుట్టు ఒత్తుగా మారడం వరకూ – ఇవి అన్నింటికీ పనిచేస్తాయి. కానీ, వీటిని సరిగ్గా ఉపయోగించుకోకపోతే ఫలితాలు రావు. మెంతి నీళ్లు.. రాత్రంతా మెంతి గింజలను నీటిలో నానబెట్టి, ఉదయాన్నే ఆ నీటిని తాగండి. జీర్ణశక్తి పెరుగుతుంది, బరువు తగ్గడానికి కూడా సాయం చేస్తుంది. గింజలను కూడా తినేయొచ్చు.మెంతి పొడి.. కూరల్లో, చపాతీ పిండిలో మెంతి పొడి కలపండి. రుచితో పాటు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది.మెంతి టీ.. మెంతి గింజలను నీటిలో వేసి మరిగించి, టీలా తాగండి. గొంతు నొప్పి, జలుబుకు ఇది అద్భుతంగా పనిచేస్తుంది.


## కర్బూజను వీరు తినకూడదు..!

వేసవికాలం వచ్చినప్పుడల్లా శరీరానికి చల్లదనాన్ని అందించే పండ్లు తినడం అనివార్యం. అందులో ముఖ్యంగా కర్బూజ చాలా మందికి ఇష్టమైన పండు. ఇది తిన్న వెంటనే దాహాన్ని తీరుస్తుంది. ముఖ్యంగా ఇందులో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల వేసవి వేడిని తట్టుకునే శక్తిని అందిస్తుంది. పైగా ఇందులో విటమిన్ ఇ, జింక్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, ఫైబర్ వంటి అనేక పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన పౌష్టికతను అందించడంతో పాటు, జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగుపరిచేలా సహాయపడతాయి. ఆరోగ్య సమస్యలు ఉన్న కొంతమంది వ్యక్తులు కర్బూజను తినకుండా దూరంగా ఉండటం మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో దీనిని అధికంగా తీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ మీద ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా డయాబెటిస్, కిడ్నీ సమస్యలు, చర్మ సంబంధిత అలర్జీలు, గ్యాస్ట్రిక్ సమస్యలతో బాధపడేవారు ఈ పండును మితంగా తీసుకోవడం లేదా వైద్యుల సలహా తీసుకుని మాత్రమే తినడం ఉత్తమం. డయాబెటిస్ ఉన్నవారు కర్బూజను ఎక్కువగా తినకూడదు. నిపుణుల మాట ప్రకారం ఈ పండులో గ్లైసెమిక్ ఇండెక్స్ 60-80 మధ్య ఉంటుంది. దీన్ని అధికంగా తీసుకున్నట్లయితే రక్తంలో షుగర్ లెవల్స్ పెరిగిపోవచ్చు. కాబట్టి



డయాబెటిస్ ఉన్నవారు దీన్ని తినే ముందు వైద్యుని సలహా తీసుకోవడం ఉత్తమం. చర్మ సమస్యలు లేదా అలర్జీలతో బాధపడేవారు కర్బూజను తినకపోవడమే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. కొందరికి ఇది తిన్న వెంటనే దద్దుర్లు, దురద, వాపు, మచ్చలు వంటి సమస్యలు రావొచ్చు. అలాంటి వారు వైద్యుల సూచన మేరకు మాత్రమే దీనిని తీసుకోవడం ఉత్తమం. పేగుల సమస్యలు, గ్యాస్, ఉబ్బరం, ఇరిటబుల్ బవల్ సిండ్రోమ్ ఉన్నవారు కర్బూజను తినకపోవడమే మంచిది. ఇందులో అధికంగా ఫైబర్ ఉండటం వల్ల జీర్ణక్రియపై ప్రభావం చూపించే అవకాశం ఉంది. దీనిని ఎక్కువగా తీసుకుంటే పేగుల్లో గ్యాస్ పెరిగి అసౌకర్యానికి గురికావొచ్చు.


## పనీర్ ఎక్కువగా తింటున్నారా?



పనీర్.. రుచితో పాటు ఆరోగ్య ప్రయోజనాలు కూడా మనకు ఎంతో మేలు చేస్తాయి. పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ దీనిని ఇష్టపడతారు. అయితే ఆరోగ్యానికి మంచిది కాబట్టి ఎంతైనా తినేయాలని భావించడం పొరపాటు. ఏ ఆహార పదార్థమైనా మితంగా తీసుకోవడం మంచిది. పనీర్ ప్రోటీన్ అధికంగా కలిగి ఉంది. ఇది కండరాలను బలంగా మారుస్తుంది, కణాల పునరుద్ధరణకు సహాయపడుతుంది. శాఖాహారులకు పనీర్ అత్యుత్తమ ప్రోటీన్ మూలంగా నిలుస్తుంది. 100 గ్రాముల పనీర్‌లో సుమారు 18 గ్రాముల ప్రోటీన్ లభిస్తుంది. ఇది శరీరానికి కావాల్సిన ప్రోటీన్ అవసరాన్ని తీర్చడంలో సహాయపడుతుంది. పనీర్‌లో కాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకలకు బలం చేకూర్చి ఎముకల దృఢత్వాన్ని పెంచుతుంది. పిల్లలు, గర్భిణీలు, వృద్ధులకు కాల్షియం చాలా అవసరం. రోజువారీ డైట్‌లో పనీర్ చేర్చుకోవడం వల్ల ఎముకల బలహీనత సమస్యలు తగ్గే అవకాశం ఉంది. పనీర్‌లో విటమిన్ B12, విటమిన్ D, విటమిన్ A, రిబోఫ్లావిన్ వంటి పుష్కలమైన విటమిన్లు ఉంటాయి. అలాగే ఫాస్ఫరస్, జింక్, సెలీనియం వంటి ఖనిజాలు శరీరంలోని వివిధ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి, శక్తిని అందించడానికి, శరీర పనితీరును సమతుల్యం చేయడానికి తోడ్పడతాయి.పనీర్‌లో ఒమేగా-3, ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్ ఉన్నాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. రక్తనాళాల్లో కొవ్వు పేరుకోకుండా నిరోధించి, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి.

పనీర్‌లో కాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకలకు బలం చేకూర్చి ఎముకల దృఢత్వాన్ని పెంచుతుంది. పిల్లలు, గర్భిణీలు, వృద్ధులకు కాల్షియం చాలా అవసరం. రోజువారీ డైట్‌లో పనీర్ చేర్చుకోవడం వల్ల ఎముకల బలహీనత సమస్యలు తగ్గే అవకాశం ఉంది. పనీర్‌లో విటమిన్ B12, విటమిన్ D, విటమిన్ A, రిబోఫ్లావిన్ వంటి పుష్కలమైన విటమిన్లు ఉంటాయి. అలాగే ఫాస్ఫరస్, జింక్, సెలీనియం వంటి ఖనిజాలు శరీరంలోని వివిధ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి, శక్తిని అందించడానికి, శరీర పనితీరును సమతుల్యం చేయడానికి తోడ్పడతాయి.పనీర్‌లో ఒమేగా-3, ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్ ఉన్నాయి.

## కొలెస్ట్రాల్ నియంత్రణ కోసం టాప్ బెస్ట్ గ్రీన్ ఫుడ్స్..!



కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడానికి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ఆకుపచ్చ ఆహారాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతాయి. పాలకూర, బ్రోకలీ, క్యాబేజీ, అవకాడో, ద్రాక్ష, గోంగూర, మెంతికూర వంటి గ్రీన్ ఫుడ్స్ గుండె సంబంధిత సమస్యలను తగ్గించడంలో సహాయపడుతాయి. రోజువారీ ఆహారంలో వీటిని చేర్చడం వల్ల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆరోగ్యకరమైన జీవనశైలికి గ్రీన్ ఫుడ్స్ చాలా ముఖ్యం. అవి కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతూ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ద్రాక్ష, బ్రోకలీ, ఆకుకూరలు, క్యాబేజీ వంటి గ్రీన్ ఫుడ్స్ రోజువారీ ఆహారంలో చేర్చితే ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. ద్రాక్ష ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పండు. ఇందులో హైడ్రాక్సీసిన్నమేట్స్ అనే ఫైటోన్యూట్రియెంట్లు ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతాయి.

ద్రాక్షను ప్రతి రోజు ఆహారంలో చేర్చడం ద్వారా గుండె సంబంధిత రోగాలు తగ్గించే అవకాశం ఉంటుంది. గుండె సమస్యల్ని తగ్గించడానికి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ద్రాక్ష చాలా ముఖ్యమైన ఆహారం. దీనిలోని యాంటీఆక్సిడెంట్లు కూడా గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. కాబట్టి ద్రాక్షను స్నాక్స్ రూపంలో లేదా జ్యూస్‌గా తీసుకోవడం మంచిది.బ్రోకలీ ఒక పోషక విలువలతో నిండిన కూరగాయ. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. బ్రోకలీలో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. బ్రోకలీని క్రమం తప్పకుండా ఆహారంలో చేర్చుకోవడం వల్ల గుండె రోగాలు తగ్గిపోతాయి. ఇది రక్తంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించే శక్తివంతమైన ఆహారం. సలాడ్‌గా లేదా పులుసులో బ్రోకలీని వాడితే ఆరోగ్యానికి మేలు. అవకాడోలో మోనోశాచురేటెడ్ కొవ్వు ఉంటుంది. ఇది శరీరానికి మంచి కొవ్వుగా పరిగణించబడుతుంది. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. అవకాడోను క్రమం తప్పకుండా తీసుకోవడం గుండె సంబంధిత సమస్యలు రాకుండా చూడడంలో సహాయపడుతుంది. అలాగే అవకాడోలో విటమిన్ %జు%, పొటాషియం వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచటానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి.


## రోజుకు ఎన్ని సార్లు అన్నం తినాలి..?



ప్రతిరోజూ అన్నం తినడం చాలా మందికి సాధారణమైన ఆహారపు అలవాటు. అయితే ఇది ఎక్కువసార్లు తీసుకోవడం వల్ల ఆరోగ్యపరంగా కొన్ని సమస్యలు తలెత్తవచ్చు. ముఖ్యంగా మధుమేహం, అధిక బరువు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. మనకు సాంప్రదాయంగా అన్నం ప్రధాన ఆహారంగా ఉంటుంది. దాదాపు ప్రతి భోజనంలోనూ అన్నం ఉంటూనే ఉంటుంది. అయితే రోజుకి ఎక్కువసార్లు అన్నం తినడం వల్ల శరీరానికి ఉపయోగాల కన్నా నష్టాలు ఎక్కువగా ఉంటాయని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా మధుమేహం, అధిక బరువు ఉన్నవారు దీనిపై శ్రద్ధ వహించాలి. అన్నం తినగానే శరీరంలో గ్లూకోజ్ స్థాయిలో వేగంగా పెరుగుదల చోటుచేసుకుంటుంది. ఇది గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉండటం వలన జరుగుతుంది. అధిక గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారం తరచూ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి అనియంత్రితంగా పెరగవచ్చు. ఇది మధుమేహాన్ని ఆహ్వానించడమే కాదు.. ఇప్పటికే ఉన్న వారికి ప్రమాదకరం. డయాబెటిక్ వ్యక్తులు రోజుకి మూడు సార్లు అన్నం తినడం వంటి అలవాట్లను కొనసాగిస్తే రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచడం కష్టమవుతుంది. అందువల్ల వారు న్యూట్రీషనిస్ట్ లేదా డాక్టర్లు సూచించిన విధంగా మాత్రమే అన్నాన్ని పరిమిత మోతాదులో తీసుకోవాలి.

ఎక్కువ అన్నం తీసుకోవడం వల్ల ఇన్సులిన్ వృథా కావడం, గ్లూకోజ్ నిల్వలు పెరగడం జరుగుతుంది. అన్నం ఎక్కువగా తినడం వలన శరీరంలో కార్బోహైడ్రేట్లు అధికంగా నిల్వవుతాయి. శరీరం వాటిని శక్తిగా ఉపయోగించకపోతే కొవ్వుగా నిల్వ చేస్తుంది. ఇది పొట్ట చుట్టూ అధిక కొవ్వుగా మారుతుంది. కాలక్రమేణా ఇది స్థూలతకు దారి తీస్తుంది.

## పీరియడ్స్ నొప్పి తగ్గడానికి ఇవి తినండి..! ఫుల్ యాక్టివ్ గా ఉంటారు..!



నెలసరి సమయంలో మహిళలు అనేక రకాల అసౌకర్యాలకు లోనవుతుంటారు. కడుపు నొప్పి, తలనొప్పి, అలసట వంటి సమస్యలు సాధారణం. అయితే కొన్ని సహజ ఆహార పదార్థాలు ఈ సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. మంచి పోషకాలు కలిగిన ఫలాలు, కూరగాయలు, డ్రై ఫ్రూట్స్ వల్ల శరీరం ప్రశాంతంగా ఉంటుంది. నెలసరి సమయంలో చాలా మంది మహిళలు తలనొప్పి, కడుపు నొప్పి, అలసట, ఉబ్బరం వంటి సమస్యలను ఎదుర్కొంటారు. కొన్ని ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల ఈ అసౌకర్యాలను కొంతవరకు తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా సహజంగా లభించే కొన్ని ఫలాలు, కూరగాయలు, డ్రైఫ్రూట్స్ ఈ రోజుల్లో శరీరాన్ని ప్రశాంతంగా ఉంచడంలో సహాయపడతాయి. నెలసరి నొప్పి సమయంలో శరీరానికి శాంతిని కలిగించే ప్రాకృతిక మార్గాల్లో డార్క్ చాక్లెట్ ఒకటి. ఇందులో మెగ్నీషియం, ఐరన్ వంటి ఖనిజాలు ఉండటం వల్ల కండరాల నొప్పిని తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. అంతేకాకుండా ఇది ఫీల్ గుడ్ కెమికల్స్ అయిన సిరొటొనిన్‌ను విడుదల చేసేలా చేస్తుంది. దీని ప్రభావంతో మన మనసు కొంత హాయిగా, ప్రశాంతంగా అనిపిస్తుంది.నెలసరి సమయంలో కొంతమందికి గ్యాస్ సమస్య లేదా కడుపు ఉబ్బరంగా అనిపించవచ్చు. అలాంటి సందర్భాల్లో పుదీనా ఆకులతో చేసిన టీ లేదా నిమ్మరసం కలిపిన గోరువెచ్చని నీరు తాగడం ద్వారా ఉపశమనం పొందవచ్చు. ఇవి శరీరాన్ని డిటాక్స్ చేయడంలో సహాయపడతాయి, జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి.బీట్రూట్‌లో ఉండే ఐరన్, ఫోలేట్, విటమిన్ సి వల్ల రక్తం శుద్ధి అవుతుంది.

## కప్పు ఫ్రెంచ్ ఫ్రైస్ 25 సిగరెట్లు కాల్చడంతో సమానం..!



ఫ్రెంచ్ ఫ్రైస్ రుచికరమైన ఆహారంగా కనిపించినా ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగిస్తాయి. ధూమపానంతో సమానమైన ప్రమాదాలను కలిగి ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వేయించిన ఆహారాలలో ట్రాన్స్ ఫ్యాట్స్ సాధారణంగా కనిపిస్తాయి.

అధిక ఉష్ణోగ్రతల వద్ద నూనె వేడి చేయడం ద్వారా ఇవి ఉత్పత్తి అవుతాయి. నూనెను ఎక్కువ సార్లు ఉపయోగించడం వల్ల ట్రాన్స్ ఫ్యాట్స్ స్థాయిలు పెరుగుతాయి. న్యూ ఇంగ్లాండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్ పరిశోధన ప్రకారం ట్రాన్స్ ఫ్యాట్స్ కరోనరీ హార్ట్ డిసీజ్ ప్రమాదాన్ని పెంచుతాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. ఫ్రెంచ్ ఫ్రైస్ తరచుగా తినడం వల్ల ఆరోగ్యానికి తీవ్ర ప్రమాదాలు ఉన్నాయని ఇటీవలి అధ్యయనాలు, నిపుణులు హెచ్చరిస్తున్నారు. బరువు పెరగడం, గుండె సమస్యలు, క్యాన్సర్ ప్రమాదం పెరగడం జరుగుతుందని వారు తెలిపారు. ఫ్రైయింగ్ సమయంలో ఏర్పడే ట్రాన్స్ ఫ్యాట్స్, కార్సినోజెనిక్ సమ్మేళనాలు గుండెకు హాని కలిగిస్తాయని వెల్లడించారు. ఒక సర్వింగ్ ఫ్రెంచ్ ఫ్రైస్ తినడం 25 సిగరెట్లు సిగరెట్లు కాల్చడంతో సమానమని నిపుణులు చెప్తున్నారు.

ఫ్రెంచ్ ఫ్రైస్ ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన స్నాక్. బర్గర్లతో లేదా సింగిల్ గా ఆర్డర్ చేసుకుని తినడానికి చాలా మందికి ఇష్టమైన ఆహారం ఇది. క్రిస్పీ టెక్స్చర్, ఉప్పు రుచి వాటిని మరింత టేస్టీగా మార్చేస్తాయి. కానీ ఈ రుచికర ఆహారం వెనుక తీవ్ర ఆరోగ్య సమస్య దాగి ఉంది. తరచుగా తినడం ద్వారా బరువు పెరగడం, గుండె ఆరోగ్యం దెబ్బతినడం, క్యాన్సర్ ప్రమాదం పెరగడం జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఫ్రెంచ్ ఫ్రైస్ అధిక ఉష్ణోగ్రతల వద్ద నూనెలో డీప్ ఫ్రై చేసి తయారు చేస్తారు. ఈ ప్రక్రియలో అనారోగ్యకర సమ్మేళనాలు ఏర్పడతాయి. ఫ్రెంచ్ ఫ్రైస్ వేయడానికి ఏ నూనె ఉపయోగించారో, ఆ నూనె ఎన్నిసార్లు తిరిగి ఉపయోగించారో తెలియదు. నూనెను పదేపదే వేడి చేయడం ద్వారా ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్స్ ఏర్పడతాయి. ఇవి గుండెకు హాని కలిగిస్తాయి. ట్రాన్స్ ఫ్యాట్స్ శరీరంలో పేరుకుపోయి కార్డియోవాస్కులర్ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. దీర్ఘకాల నష్టం కలిగిస్తాయి. ఫ్రెంచ్ ఫ్రైస్ తినడం ధూమపానం కంటే హానికరం. ధూమపానం గుండె జబ్బులు, ఊపిరితిత్తుల క్యాన్సర్, శ్వాసకోశ సమస్యలకు కారణమవుతుందని తెలిసిన విషయం. కానీ ఫ్రెంచ్ ఫ్రైస్ వినియోగం కూడా తీవ్ర పరిణామాలను కలిగిస్తుంది. ఇందులోని ఉప్పు అధిక ఉప్పు రక్తపోటును పెంచుతుంది. హైపర్‌టెన్షన్ గుండె జబ్బులు, స్ట్రోక్‌కు కారణమవుతుంది. ఎక్కువ సోడియం గుండె, రక్తనాళాలపై ఒత్తిడిని కలిగిస్తుంది. కార్డియోవాస్కులర్ సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. ఇది ధమనులు అడ్డుకోవడానికి, గుండెపోటు, స్ట్రోక్ రిస్క్ ను పెంచుతుంది. డీఎన్ఏను సైతం దెబ్బతీస్తాయి.

# దిగి వస్తున్న బంగారం ధరలు..?



అంతర్జాతీయంగా వివిధ కారణాల వల్ల బంగారం, వెండి ధరలు నిరంతరం హెచ్చుతగ్గులకు లోనవుతాయి. ప్రపంచవ్యాప్త డిమాండ్, కరెన్సీ మార్పిడి రేట్లు, వడ్డీ రేట్లు, ప్రభుత్వ విధానాలు, ప్రపంచ సంఘటనలు వంటి అంశాలు వాటి విలువను గణనీయంగా ప్రభావితం చేస్తాయి.

పసిడి ప్రియులకు అదిరి పోయే శుభవార్త. భారత బులియన్ మార్కెట్‌లో గత ఐదారు రోజులుగా పసిడి ధరలు దిగి వస్తున్నాయి. ఇది వరకు భారీగా పెరిగిన బంగారం ధరలు.. ఇప్పుడు క్రమంగా నేల చూపులు చూస్తున్నాయి. మంగళవారం (ఏప్రిల్ 8న) ధరలకు బ్రేకులు పడ్డాయి. ప్రస్తుతం దేశీయంగా తులం బంగారం ధర రూ.90,370 వద్ద ఉంది అయితే బంగారం ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు. అంతర్జాతీయంగా వివిధ కారణాల వల్ల బంగారం, వెండి ధరలు నిరంతరం హెచ్చుతగ్గులకు లోనవుతాయి. ప్రపంచవ్యాప్త డిమాండ్, కరెన్సీ మార్పిడి రేట్లు, వడ్డీ రేట్లు, ప్రభుత్వ విధానాలు, ప్రపంచ సంఘటనలు వంటి అంశాలు వాటి విలువను గణనీయంగా ప్రభావితం చేస్తాయి. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.82,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,370 వద్ద కొనసాగుతోంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.82,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,370 వద్ద ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.82,990 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,520 వద్ద కొనసాగుతోంది. హైదరాబాద్‌లో చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.82,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,370 వద్ద కొనసాగుతోంది.

విజయవాడలో చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.82,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,370 వద్ద ఉంది.బెంగళూరులో చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.82,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,370 వద్ద కొనసాగుతోంది. కోల్‌కతాలో చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.82,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,370 వద్ద కొనసాగుతోంది. బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి అంతర్జాతీయ ప్రామాణీకరణ సంస్థలు హాల్ మార్కులను ఇస్తాయి. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999 అని, 23 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 958 అని, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 916 అని, 21 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 875 అని, 18 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 750 అని రాసి ఉంటుంది. చాలా వరకు బంగారం 22 క్యారెట్లలో అమ్ముడవుతుండగా, కొంతమంది 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తారు. క్యారెట్ 24 మించకూడదు. అలాగే క్యారెట్ ఎంత ఎక్కువగా ఉంటే బంగారం అంత స్వచ్ఛంగా ఉంటుంది.

## రతన్ టాటా వీలునామాలో సంచలన విషయాలు..



రతన్ టాటా 9 అక్టోబర్ 2024న 86 సంవత్సరాల వయసులో మరణించారు. తన వీలునామాలో రూ. 10,000 కోట్ల విలువైన తన ఆస్తిలో ఎక్కువ భాగాన్ని పేదలు, పేదలకు సహాయం చేయడానికి ఒక NGO కి విరాళంగా ఇచ్చారు. కానీ దీనితో పాటు, అతను తన సేవకులు, ఉద్యోగులు, పెంపుడు కుక్క టిటో సంరక్షణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేశాడు. రతన్ టాటా తన చిరకాల వంటవాడు రాజన్ షాకు రూ.1 కోటి బహుమతిగా ఇచ్చారు. అలాగే, రూ.51 లక్షల రుణాన్ని కూడా మాఫీ చేశారు. రాజన్ షాకు తన జర్మన్ షెపర్డ్ కుక్క టిటోను జీవితాంతం చూసుకునే బాధ్యతను అప్పగించాడు రతన్ టాటా. దీనికోసం రూ.12 లక్షలు విడిగా ఇచ్చారు. దీనిలో అతను ప్రతి త్రైమాసికంలో రూ.30,000 పొందుతాడు. రతన్ టాటా తన దయగల స్వభావానికి ప్రసిద్ధి చెందారు. అతను తన డ్రైవర్ రాజు లియోన్ కు రూ.1.5 లక్షలు, రూ.18 లక్షల రుణాలను మాఫీ చేశాడు. తన ఇంట్లో పనిచేసే కార్ క్లీనర్లు, ప్యూన్లు వంటి సేవకులకు రూ.15 లక్షలు పంపిణీ చేయాలని కూడా రతన్ టాటా తన వీలునామాతో పేర్కొన్నారు. ఇది అతని సర్వీస్ సంవత్సరాల ప్రకారం అందించబడుతుంది. రతన్ టాటా బ్రాండ్ దుస్తులైన డాక్స్, పోలో, బ్రూక్స్ బ్రదర్స్, బ్రియోని సూట్లు, హెర్మ్స్ టైలను పేదలకు పంపిణీ చేయడానికి NGO లకు ఇవ్వనున్నారు. ఆయన సన్నిహితుడు శంతను నాయుడు ఎంబీఏలో కోటి రూపాయల రుణం మాఫీ అయింది. పొరుగువాడు జేక్ మలైట్ రూ.23.7 లక్షల రుణాన్ని కూడా మాఫీ చేశారు. ఈ వీలునామాను అమలు చేసినందుకు టాటా ట్రస్ట్ ట్రస్టీ డారియస్ ఖంబట్టా, ఇతరులకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల బహుమతి లభిస్తుంది. అతని సవతి సోదరీమణులు షిరిన్, దయానాలకు అతని ఆస్తిలో మూడింట ఒక వంతు లభిస్తుంది. టాటా మోటార్స్ 2025 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 9,33,166 వాహనాలను విక్రయించింది. ఇది FY24లో ఉన్న 9,69,340 కంటే 4 శాతం తక్కువ. ఇందులో దేశంలో 9,12,155 వాహనాలు అమ్ముడయ్యాయి (4% తక్కువ). అలాగే విదేశాలలో 21,011 వాహనాలు అమ్ముడయ్యాయి (3% ఎక్కువ). ప్రయాణీకుల వాహనాల అమ్మకాలు 5,56,263 (3%) తగ్గుదల, వాణిజ్య వాహనాల అమ్మకాలు 3,76,903 (5%) తగ్గుదల ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి.

## స్వల్పంగా పెరిగిన బంగారం, వెండి ధరలు..



అంతర్జాతీయంగా బంగారం ధరలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి. ఇటీవల కొన్ని నెలలుగా రికార్డు స్థాయికి చేరుకున్న బంగారం ధర ఇన్వెస్టర్లకు వరంగా ఉన్నా, కొనుగోలు దారులకు మాత్రం భారంగా మారింది. ఇప్పుడు శుభకార్యాల సీజన్ ప్రారంభం కావడంతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. ఒక్కోసారి మార్కెట్లో ధరలు పెరిగితే మరి కొన్నిసార్లు తగ్గుతూ కనిపిస్తాయి. గత రెండు మూడు రోజుల నుంచి గోల్డ్, వెండి ధరలు స్వల్పంగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం గోల్డ్ గ్రాముకు ఒక రూపాయి పెరిగింది. అలాగే వెండి కేజీకి రూ. 200 తగ్గింది. గోల్డ్ ధరలు ప్రపంచ బంగారం ధరలపై ఆధారపడి ఉంటాయి, ద్రవ్యోల్బణం, ప్రపంచ ధరలలో మార్పు, కేంద్ర బ్యాంకు బంగారు నిల్వ, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, ఆభరణాల మార్కెట్లు వంటి అనేక అంతర్జాతీయ అంశాల ద్వారా ఇవి ప్రభావితమవుతాయి. హైదరాబాద్ నగరంలో బంగారం ధరలు స్థిరంగా ఉండటం లేదు. గతేడాదితో పోలిస్తే భారీగానే పెరుగుతూ వస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల బాట పట్టారు. అన్ని దేశాలకు సుంకాలు విధించారు. దీంతో బంగారం ధర ఆకాశాన్ని తాకనుందనే అభిప్రాయాన్ని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే 10 గ్రాముల బంగారం ధర రూ. 85 వేలు దాటిపోయింది. ఇక ఆ ధర రూ. లక్షకు చేరినా ఆశ్చర్యపోనక్కర్లేదనే చెబుతున్నారు. భారత్ సహా ప్రపంచంలోని దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు విధించారు. దీంతో బంగారం ధర ఆకాశానంటుతోందని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు ఒక రూపాయి పెరిగి 1 గ్రాము రూ. 8,561 కాగా 10 గ్రాముల ధర రూ. 85,610గా ఉంది. అలాగే 24 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు గ్రాముకు ఒక రూపాయి పెరిగి. ఒక గ్రాము రూ. 9,339 కాగా 10 గ్రాముల ధర రూ. 93,390గా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ, విజయవాడలో ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం గోల్డ్ గ్రాముకు ఒక రూపాయి పెరిగింది. అలాగే వెండి కేజీకి రూ. 200 తగ్గింది. గోల్డ్ ధరలు ప్రపంచ బంగారం ధరలపై ఆధారపడి ఉంటాయి, ద్రవ్యోల్బణం, ప్రపంచ ధరలలో మార్పు, కేంద్ర బ్యాంకు బంగారు నిల్వ, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, ఆభరణాల మార్కెట్లు వంటి అనేక అంతర్జాతీయ అంశాల ద్వారా ఇవి ప్రభావితమవుతాయి. హైదరాబాద్ నగరంలో బంగారం ధరలు స్థిరంగా ఉండటం లేదు.

## రూపాయికి టారిఫ్‌ల సెగ



అమెరికా టారీఫ్ యుద్ధ అనిశ్చితులకు తోడు దిగుమతిదారుల నుంచి డాలర్లకు డిమాండ్ పెరగడంతో రూపాయి విలువ భారీగా పతనమయ్యింది. స్టాక్ మార్కెట్ల వరుస పతనం.. ఎఫ్ఐఐలు తరలిపోవడంతో రోజు రోజుకు ఒత్తిడిని ఎదుర్కొంటుంది. ఈ నేపథ్యంలోనే డాలర్‌తో రూపాయి మారకం విలువ ఏకంగా 38 పైసలు క్షీణించి 85.82కు దిగజారింది. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజీలో డాలర్‌తో రూపాయి విలువ 85.79 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 85.57-85.90 మధ్య కదలాడింది. ముడి చమురు బ్యారెల్ ధర 3.03 శాతం తగ్గి 63.59 వద్ద ముగిసింది. శుక్రవారం సెషన్‌లో రూ.3,483.98 కోట్ల ఎఫ్ఐఐలు తరలిపోయాయి. భారత్‌కు ట్రంప్ ప్రభుత్వం వ్యూహాత్మక భాగస్వామి అని గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి ప్రభుత్వ వర్గాలకు ట్రంప్ టారీఫ్‌ల చర్యలతో రూపాయి పతనం, మార్కెట్ల క్షీణతతోనైనా మేలుకొలుపు కావాలని నిపుణులు సూచిస్తున్నారు.

రూపాయి పతనంతో దిగుమతి, దిగుమతి ఆధారిత ఉత్పత్తులు భారం కానున్నాయి. బంగారం ధర మరింత పెరగనుంది. అదే విధంగా ప్రభుత్వ విదేశీ అప్పు చెల్లింపులు భారంగా మారనున్నాయి. ఈ పరిణామాలు అంతిమంగా దేశ ఆర్థిక వ్యవస్థను మందగమనంలోకి నెట్టనున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## ట్రంప్ టారిఫ్‌లతో మార్కెట్లు అల్లకల్లోలం...



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల వేటు ప్రపంచ మార్కెట్లలో అల్లకల్లోలం సృష్టిస్తోంది. వరుస నష్టాలతో ఇప్పటికే కుదేలైన మార్కెట్లు.. సుంకాల ప్రకంపనలతో సోమవారం మార్కెట్లు పేకమేడల్లా కుప్పకూలాయి. అమెరికా, యూరప్, ఆసియా స్టాక్ ఎక్స్ఛేంజిలు భారీ నష్టాలను చవి చూశాయి. ఈ ప్రభావంతో దలాల్ స్ట్రీట్‌లోనూ అమ్మకాల వెల్లువ చోటుచేసుకుంది. ఒక్క పూటలో ఓ దశలో దాదాపు రూ.20 లక్షల కోట్ల సంపద తుడిచిపెట్టుకుపోయింది. బిఎస్ఇ సెన్సెక్స్ ప్రారంభంలో 4000 పాయింట్లు పతనమైంది. తుదకు 2,227 పాయింట్లు లేదా 2.95 శాతం పతనమై 73,137కు దిగజారింది. ఇంట్రాడేలో 71,425.01 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 742 పాయింట్లు లేదా 3.24 శాతం నష్టంతో 22,161కి పడిపోయింది. అన్ని రంగాల సూచీలు నష్టాలు చవిచూశాయి. ఐటి, లోహ, రియాల్టీ, ఆటో, ఫైనాన్షియల్ రంగాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్-30లో కేవలం ఒకే ఒక్క సూచీ హిందుస్థాన్ యూనిలీవర్ మాత్రం స్వల్పంగా పెరగ్గా.. మిగతా అన్నీ నేలచూపులు చూశాయి. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.14 లక్షల కోట్లు ఆవిరై.. రూ.389 లక్షల కోట్లకు పరిమితమైం ది. ఈ ఒక్క మార్చిలోనే మదుపర్ల సంపద ఏకంగా రూ.30 లక్షల కోట్లు హరించుకుపోయింది. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 3.63 శాతం, 3.88 శాతం చొప్పున పతనమయ్యాయి. భారీ నష్టాలతో మదుపర్లు లబోదిబోమన్నారు. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.14 లక్షల కోట్లు ఆవిరై.. రూ.389 లక్షల కోట్లకు పరిమితమైం ది. ఈ ఒక్క మార్చిలోనే మదుపర్ల సంపద ఏకంగా రూ.30 లక్షల కోట్లు హరించుకుపోయింది.


## కొత్త ఆర్థిక సంవత్సరం నష్టాలతో స్టాక్ మార్కెట్లు ప్రారంభం!



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు కొత్త ఆర్థిక సంవత్సరాన్ని భారీ నష్టాలతో ప్రారంభించాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బలహీన సంకేతాలు సూచీల సెంటిమెంట్‌ను ప్రభావితం చేస్తున్నాయి. ప్రతీకార టారిఫ్‌లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 2న తుది నిర్ణయాన్ని ప్రకటించనున్న నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.

## ట్రంప్ టారిఫ్ ఎఫెక్ట్ నష్టాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు..!

భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు ప్రకటించిన వేళ. దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గడిచిన సెషన్‌తో పోలిస్తే గురువారం నష్టాలను చవిచూస్తున్నాయి. ఈ రోజు ఉదయం 9 గంటల 36 నిముషాలకు నిఫ్టీ 54 పాయింట్లు తగ్గి 23,277కు చేరింది. సెన్సెక్స్ 253 పాయింట్లు దిగజారి 76,356 వద్ద ట్రేడవుతోంది. అమెరికా డాలర్ ఇండెక్స్ 103.05 పాయింట్ల వద్దకు చేరింది. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ బ్యారెల్ ధర 73.26 అమెరికన్ డాలర్ల వద్ద ఉంది. యూఎస్ 10 ఏళ్ల బాండ్ ఈల్డ్‌లు 4.06 శాతానికి చేరాయి. అమెరికా మార్కెట్లు గడిచిన సెషన్‌లో లాభాల్లో ముగిశాయి. ఎస్ అండ్ పీ గత సెషన్‌తో పోలిస్తే 0.67 శాతం లాభపడింది. నాస్‌డాక్ 0.87 శాతం ఎగబాకింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల బాంబు పేల్చారు. అనుకున్నట్లుగా విదేశీ ఉత్పత్తులపై భారీగా సుంకాలు పెంచారు. భారతదేశ ఉత్పత్తులపై 26 శాతం టారిఫ్ వసూలు చేయనున్నట్లు ప్రకటించారు. వియత్నాం ఉత్పత్తులపై 46 శాతం, చైనాపై 34 శాతం, యూరోపియన్ యూనియన్ (ఈయూ) పై 20 శాతం, స్విట్జర్లాండ్‌పై 31, తైవాన్‌పై 32, జపాన్‌పై 24, యూకేపై 10 శాతం సుంకాలను ఖరారు చేశారు. అన్ని దేశాల నుంచి దిగుమతి అయ్యే ఆటోమొబైల్స్‌పై 25 శాతం సుంకం విధిస్తున్నట్లు తేల్చిచెప్పారు. ఏప్రిల్ 2వ తేదీని 'విముక్తి దినం'గా ట్రంప్ ప్రకటించారు. ఇదిలాఉండగా, మార్చిలో పుంజుకున్న తయారీ




రంగ గణాంకాలు సానుకూల సెంటిమెంటుకు దోహదపడినట్లు నిపుణులు తెలియజేస్తున్నారు.

## 'టాక్సిక్'ని తక్కువంచనా వేస్తున్నారా....



వచ్చే ఏడాది మార్చి 26, 27 తేదీల్లో క్లాష్ అయ్యేందుకు రెడీ అవుతున్న నాని ప్యారడైజ్, రామ్ చరణ్ పెద్దిల గురించే అందరూ మాట్లాడుతున్నారు కానీ వీటికన్నా వారం ముందు మార్చి 19 రాబోతున్న టాక్సిక్ ని తక్కువంచనా వేస్తున్న వైనం సోషల్ మీడియాలో కనిపిస్తోంది. ఏడు రోజుల గ్యాప్ ఉన్నా సరే యష్ ని సులభంగా తీసుకోవడానికి లేదు. ఎందుకంటే ఉత్తరాది మార్కెట్ లో కెజిఎఫ్ పుణ్యమాని యష్ కు భారీ డిమాండ్ ఉంది. ఆ కారణంగానే బాలీవుడ్ నుంచి కియారా అద్వానీని హీరోయిన్ గా తీసుకోవడం ద్వారా దర్శకురాలు గీతూ మోహన్ దాస్ తెలివైన ఎత్తుగడ వేశారు.

గతంలో వచ్చిన టాక్సిక్ టీజర్ మీద నెగటివ్ ఫీడ్ బ్యాక్ ఎక్కువగా వచ్చిన నేపథ్యంలో ముందస్తుగా దాని మీద ఎలాంటి అంచనాలు పెట్టుకోవాలో అర్థం కాని అయోమయం బయ్యర్ వర్గాల్లో ఉంది. అయితే యష్ పుట్టినరోజు కోసం ఏదో ఒక అప్డేట్ ఇవ్వాలి కాబట్టి హడావిడిగా కట్ చేసిన వీడియో తప్ప అసలు కంటెంట్ కు దానికి సంబంధం లేదని బెంగళూరు రిపోర్ట్. ఎవరూ ఊహించనంత యాక్షన్ విజువల్స్ తో టాక్సిక్ రూపొందుతోందని ఇన్ సైడ్ టాక్. నయనతార పాత్రకు సైతం చాలా ప్రాధాన్యం ఉంటుందని, తనకు హీరోకు మధ్య ఉన్న బాండింగ్ కథలో కీలకమైన మలుపులకు కారణమవుతుందని అంటున్నారు సో నార్త్ స్టేట్స్ లో టాక్సిక్ నుంచి ప్యారడైజ్, పెద్దిలకు ఆషామాషీ పోటీ అయితే ఉండదు.

# బాలయ్య ఫార్ములా... తమన్నాకు కలిసొచ్చింది



ఈ నెల విడుదల కాబోతున్న నోటెడ్ సినిమాల్లో ఓదెల 2 బిజినెస్ పరంగా మంచి క్రేజ్ సంపాదించుకుంది. టీజర్ రాక ముందు వరకు దీని గురించి ప్రేక్షకుల్లో పెద్దగా అవగాహన లేదు. ఎందుకంటే ఓదెల రైల్వేస్టేషన్ గా వచ్చిన మొదటి భాగం నేరుగా ఓటిటి రిలీజ్ జరుపుకోవడం, కొంచెం ఏ సర్టిఫికెట్ కంటెంట్ వల్ల కామన్ ఆడియన్స్ కి ఎక్కువ రీచ్ కాలేదు. కానీ నిర్మాత కం రైటర్ సంపత్ నంది ఈసారి థియేటర్ ని టార్గెట్ చేసుకుని మిల్కీ బ్యూటీ తమన్నాని ఎంచుకోవడం సినిమా ఇమేజ్ పెంచడానికి బాగా ఉపయోగపడింది. రిలీజ్ కు ముందే మొత్తం రికవర్ అయిపోయి లాభాలు కూడా వచ్చాయన్న టాక్ ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. అంకెల సంగతి పక్కనపెడితే ఓదెల 2 మీద ఇంత బజ్ ఏర్పడడానికి కొన్ని కారణాలు కనిపిస్తున్నాయి. మొదటిది బాలయ్య అఖండలో అఘోరా క్యారెక్టర్ ని జనం రిసీవ్ చేసుకున్న తీరుని సంపత్ నంది బాగా స్టడీ చేశాడు. ఎలాంటి భీభత్స రూపం లేకుండా హుందాగా దాన్ని బోయపాటి శీను డిజైన్ చేసిన తీరుని స్ఫూర్తిగా తీసుకుని తమన్నా పాత్రకు రూపకల్పన చేసినట్టు కనిపిస్తోంది. వీటికి తోడు శివుడి సెంటిమెంట్, కాశి బ్యాక్ డ్రాప్, గ్రామ దేవతలు, దెయ్యాలు, ఊళ్ళో హత్యలు ఇలా కంప్లీట్ ప్యాకేజీగా రూపొందించిన వైనం మాస్ జనాల్లో ఆసక్తి రేపుతోంది. ఆ నమ్మకమే బయ్యర్లను ఎక్కువ రేట్లు పెట్టేందుకు పురికొల్పుతోంది.

## తెలుగమ్మాయికి బాలీవుడ్ ఛాన్స్....



తెలుగమ్మాయిలకు తెలుగులో ఆశించిన అవకాశాలు రావు కానీ.. వాళ్లు వేరే భాషల్లోకి వెళ్లి సత్తా చాటుతుంటారు. అంజలి, ఆనంది, శ్రీదివ్య, కలర్స్ స్వాతి లాంటి వాళ్లు తమిళంలో ఎంత మంచి పేరు సంపాదించారో తెలిసిందే. ఐతే తెలుగమ్మాయిలు ఎక్కువగా తమిళంలోకే వెళ్తుంటారు కానీ.. హిందీలో అవకాశాలు అందుకోవడం మాత్రం అరుదే.

## కాంతార హీరోకు పంజుర్లి హెచ్చరిక...




పెద్దగా అంచనాలు లేకుండా కేవలం పదహారు కోట్లతో రూపొంది మూడు వందల కోట్లకు పైగా సాధించిన బ్లాక్ బస్టర్ గా కాంతార గురించి ఎంత చెప్పినా తక్కువే. అప్పటిదాకా శాండల్ వుడ్ తప్ప బయట ప్రపంచానికి అంతగా పరిచయం లేని హీరో కం దర్శకుడు రిషబ్ శెట్టి పేరు ప్యాన్ ఇండియా స్థాయిలో మారుమ్రోగిపోయింది.

దాంతో కాంతర సీక్వెల్ ని చాప్టర్ 1 పేరుతో భారీ ఎత్తున తెరకెక్కిస్తున్నారు. పంజుర్లి గ్రామ దేవత నేపథ్యంలో రూపొందిన ఈ డివోషనల్ డ్రామాలో చూపించిన ఘట్టాలు రిషబ్ స్వంత ఊరితో పాటు కర్ణాటకలోని పలు ప్రాంతాల్లో జరుగుతూ ఉంటాయి. ఈ క్రమంలో అతనికో షాక్ తగిలింది. ఇటీవలే రిషబ్ శెట్టి మంగళూరులోని పంజుర్లి దేవస్థానాన్ని సందర్శించాడు. ప్రతి సంవత్సరం ప్రత్యేక దినాన ఉదయం పదకొండు నుంచి మరుసటి రోజు తెల్లవారుఝాము నాలుగు గంటల దాకా జరిగే వేడుకలో భాగం పంచుకున్నాడు. ఇది కద్రి బరిబైల్ అనే ప్రాంతంలో జరుగుతుంది.

పండగ చివరిలో రిషబ్ తో పంజుర్లి పూనిన పూజారి మాట్లాడుతూ నీ చుట్టూ చాలా మంది శత్రువులు ఉన్నారని, భారీ కుట్రకు తెర తీశారని, నువ్వు నమ్మిన దేవుడు ఖచ్చితంగా కాపాడతాడని రక్షణ హామీ ఇచ్చాడు. వారాహి పంజుర్లి నోటి వెంట వచ్చిన ఈ వాక్కులు విని అక్కడున్న వారు ఆశ్చర్యానికి గురయ్యారు. నిజానికి రిషబ్ కాంతార పార్ట్ 1 తీస్తున్న క్రమంలో చాలా సమస్యలు ఎదురుకున్నాడు. బెంగళూరు దగ్గర్లోని షూటింగ్ ప్రాంతంలో పర్యావరణానికి హానీ కలిగిస్తున్నారని స్వయంగా అటవీ శాఖా మంత్రి చర్యలకు పూనుకోవడం సంచలనం రేపింది. చిత్రీకరణ సమయంలో ప్రమాదకరమైన పేలుడు పదార్థాలు వాడారని ప్రభుత్వానికి కంప్లయింట్స్ వచ్చాయి.


## సమయం దగ్గర పడుతోంది వీరమల్లూ



వాయిదాల పర్వంలో మునిగి తేలుతున్న హరిహర వీరమల్లు మే 9 విడుదల కావడం ఖరారేనని యూనిట్ వర్గాలు అంటున్నా ప్రమోషన్లు పూర్తి స్థాయిలో మొదలుకాకపోవడం అభిమానులను ఆందోళనకు గురి చేస్తోంది. ఇప్పటికే పోస్ట్ పోన్ల వల్ల ఈ ప్యాన్ ఇండియా మూవీకి ఆశించిన బజ్ లేదు. పోస్టర్లు, పాటలు అంత ఎగ్జైట్ మెంట్ ఇవ్వలేకపోయాయి. నిన్న పెద్ది గ్లిమ్స్ చూపించిన ప్రభావం లాంటిది పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు కానీ అలాంటి సూచనేమి నిర్మాత వైపు నుంచి కనిపించడం లేదు. ఇంకొక్క నాలుగైదు రోజులు పవన్ డేట్లు ఇస్తే మొత్తం షూటింగ్ అయిపోతుందనే లీక్ తప్ప ఎలాంటి సమాచారం రాలేదు.ప్రస్తుతం పవన్ కళ్యాణ్ అరకు పర్యటనలో ఉన్నారు. వచ్చే వారం అమరావతిలో ప్రధాని నరేంద్ర మోడీ కార్యక్రమంలో బిజీ అవుతారు. మధ్యలో మంత్రివర్గ సమావేశాలు, జనసేన సమీక్షలు ఉండనే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పవన్ కాల్ షీట్లు ఇవ్వడం అంత సులభంగా లేదు. ఇంకా డబ్బింగ్ జరగాలి. సెన్సార్ కు వెళ్ళాలి. టైం చూస్తే నెల రోజులు మాత్రమే బ్యాలన్స్ ఉంది. ఈలోగా ఈవెంట్లు, పబ్లిసిటీ అన్నీ చేసుకోవాలి. అన్ని భాషల్లో రిలీజ్ కాబట్టి ముంబై, చెన్నై, బెంగళూరు లాంటి నగరాలకు తిరగాలి. పవన్ కళ్యాణ్ వచ్చే అవకాశం తక్కువ కాబట్టి మిగిలిన క్యాస్టింగ్ తో బజ్ పెంచడం సులభం కాదు. ఒకవేళ మళ్ళీ వాయిదా అంటే ఇబ్బందులు తప్పవు. వీలైనంత త్వరగా జనం దృష్టిలో హరిహర వీరమల్లు పడేలా ప్రచార పర్వానికి తెరతీయాలి. ఎంత పవన్ కళ్యాణ్ సినిమా అయినా సరే స్వంత అభిమానుల్లోనే దీని పట్ల సానుకూలత కనిపించనప్పుడు బయటి ఆడియన్స్ లో ఆసక్తి రేగడం కష్టం. ముందు ఈ గ్యాప్ సరిచేయాలి.

నిన్న పెద్ది గ్లిమ్స్ చూపించిన ప్రభావం లాంటిది పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు కానీ అలాంటి సూచనేమి నిర్మాత వైపు నుంచి కనిపించడం లేదు. ఇంకొక్క నాలుగైదు రోజులు పవన్ డేట్లు ఇస్తే మొత్తం షూటింగ్ అయిపోతుందనే లీక్ తప్ప ఎలాంటి సమాచారం రాలేదు.ప్రస్తుతం పవన్ కళ్యాణ్ అరకు పర్యటనలో ఉన్నారు.

# జాక్ మిస్సవుతున్న కిక్స్ ఇవే



టిల్లు సిరీస్ తర్వాత సిద్దు జొన్నలగడ్డ చేస్తున్న సినిమాగా జాక్ మీద ఈపాటికి భారీ అంచనాలు నెలకొనాలి. అయితే బయట అంత ఫీవర్ కనిపించడం లేదు. బుక్ మై షోలో టికెట్ల అమ్మకాలు ట్రెండింగ్ లోకి రాలేదు. పూర్తి స్థాయిలో అన్ని సెంటర్స్ ఓపెన్ కాలేదు కాబట్టి అప్పుడే కంక్లూజన్ కు రాలేం కానీ ఏదో మిస్ అవుతోందనే అనుమానం ఫ్యాన్స్ లో లేకపోలేదు. దానికి కారణమేంటో చూద్దాం. జాక్ ట్రైలర్ బాగానే ఉంది. ఓ రెండు బూతు పదాలు తప్పిస్తే ఫిర్యాదు చేసేంత బ్యాడ్ కంటెంట్ లేదు. సిద్దు మార్కు కామెడీ డైలాగులు పెట్టిన బొమ్మరిల్లు భాస్కర్ ఈసారి యాక్షన్ ఎపిసోడ్లు జొప్పించాడు.

వాటిలో కూడా ఫన్ ఉంది.సమస్య ఎక్కడంటే పాకిస్థాన్ తీవ్రవాదులను పట్టుకునే ఇన్వెస్టిగేటివ్ టీమ్ నేపథ్యాన్ని తీసుకోవడం మాస్ కి త్వరగా రీచ్ కావడం లేదు. ఎందుకంటే ఈ పాయింట్ ని సీరియస్ గా చెప్పిన ఎందరో దర్శకులు దాన్ని డ్రై చేశారు. కానీ భాస్కర్ వెరైటీగా దానికి ఎంటర్ టైన్మెంట్ జోడించడమే జాక్ ని కొత్తగా మార్చింది. డీజే టిల్లులో నేహా శెట్టి, టిల్లు స్క్వేర్ లో అనుపమ పరమేశ్వరన్ గ్లామర్ పరంగా వాటికి ప్లస్ అయ్యారు. కానీ జాక్ లో వైష్ణవి చైతన్యని హెూమ్లీగా ప్రెజెంట్ చేశారు. సో యూత్ లో తను వేగంగా రిజిస్టర్ కాలేకపోతోంది. తనకు సంబంధించిన ట్విస్టులు కొత్తగా ఉంటాయని చెప్పడం చూస్తే ఏదో దాచారేమో. పబ్లిసిటీ పరంగా జాక్ అన్ని ఫార్మాలిటీస్ పూర్తి చేసుకుంటోంది. అయితే సిద్దు మార్కు వైరల్ ప్రమోషన్లు ఏమైనా జరిగితే బాగుండేదనేది అభిమానుల అభిప్రాయం. ఇందులో నిజం లేకపోలేదు. సంక్రాంతికి వస్తున్నాంకి అనిల్ రావిపూడి చూపించిన ఫార్ములాని ఇంకో రకంగా వాడితే బాగుండేది.

## 'ఎక్స్'లో సమంత రీఎంట్రీ...



హీరోయిన్ సమంత కొంతకాలం క్రితం తన 'ఎక్స్'ఖాతాని తొలగించారు. అయితే సమంత మళ్లీ ఎక్స్‌లోకి రీ ఎంట్రీ ఇచ్చారు. ప్రస్తుతం వెండితెరకు దూరంగా ఉంటున్నారు. హీరోయిన్ పాత్రను పక్కన పెట్టిన ఆమె.. నిర్మాతగా ఇండస్ట్రీలో కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' అనే బ్యానర్‌పై ఆమె సినిమాలు నిర్మిస్తున్నారు. ఈ బ్యానర్‌లో మొదట రానున్న సినిమా 'శుభం'. ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ని ఆమె ఎక్స్‌లో తొలి పోస్ట్‌గా పెట్టారు.

## అందమైన 'గోదారి గట్టుపైన..'



మేమ్ ఫేమస్‌తో అలరించిన హీరో సుమంత్ ప్రభాస్ ఒక ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో రాబోతున్నారు. ఈ చిత్రం రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ కు ఫస్ట్ వెంచర్. ఎంఆర్ ప్రొడక్షన్స్ షార్ట్ ఫిల్మ్‌లతో పాపులరైనా సుభాష్ చంద్ర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.

Printed, Published, Edited, Owned by **MALDE SRISAILAM**, Published from H.No. 10-59, Rajapur, Balanagar, Mahabunagar, PIN - 509202.
and Printed from **MYTHRI ART PRINTERS**, 10 DCC COMPLEX, MAHABUBNAGAR - 509001. **RNI No. TELTEL/2016/69810**, Editor **MALDE SRISAILAM.** Ph: 9849476895